నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం శ్రీ సత్యసాయి
శనివారం | 15 జూన్ 2024 | పేజీలు 11

## పార్టీ కోసం కష్టపడ్డ వారికి
### ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం
# మొదటి ప్రాధాన్యత ఇస్తా..



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :**
గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం తన స్వగృహం నందు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ పార్టీ కష్టకాలంలో వున్నప్పుడు ఎవరైతే కష్టపడి పార్టీ కోసం పనిచేసారో వాళ్లకు పదవుల విషయంలో మొదటి ప్రాధాన్యత ఇస్తామని గుమ్మనూరు జయరాం స్పష్టం చేశారు. నన్ను నమ్మి నన్ను గెలిపించిన గుంతకల్లు నియోజకవర్గ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు. ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో కష్టపడ్డ వారికి ప్రాధాన్యత ఇస్తామని అలాగే ఏ నాయకుడైన గుమ్మనూరు జయరాం పేరు చెప్పి మీకు పదవులు, పోస్టు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు డిమాండ్ చేస్తే తమ దృష్టికి తీసుకురావాలని అలాంటివారిని శిక్షించడం జరుగుతుంది అని, ఇది గుంతకల్లు నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి, ప్రతి వార్డుకి వర్తిస్తుందని గుమ్మనూరు జయరాం తెలియజేశారు.



## దళారీల మాటలు నమ్మి మోసపోవద్దు

**24x7 మీకు అందుబాటులో ఉంటా.. ఎమ్మెల్యే దగ్గుపాటి**

- ఐదేళ్ల తర్వాత రాష్ట్రానికి వెలుగు వచ్చింది
- ఇచ్చిన మాట ప్రకారం ఐదు హామీలు తొలిరోజే నెరవేర్చారు
- త్వరలో నగరంలోని అన్నా క్యాంటీన్లను తెరిపిస్తాం
- అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హామీ
- నగరంలోని అన్నా క్యాంటీన్లను పరిశీలించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**
నియోజకవర్గంలో దళారీల మాటలు ఎవరు నమ్మవద్దని.. మీకు పదవులు లేదా ఇతర పనులు చేయిస్తామని డబ్బులు అడిగితే ఇవ్వద్దని.. ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ సూచించారు. మీకు ఏ పని కావాలన్నా 24x7 నేను అందుబాటులో ఉంటానని ఎప్పుడైనా మీరు రావచ్చని ఆయన స్పష్టం చేశారు. అనంతపురం నగరంలోని పాతూరు, రైల్వే స్టేషన్ సమీపంలోని అన్న క్యాంటీన్లను ఆయన పరిశీలించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో నిత్యం పేదల ఆకలి తీర్చిన ఈ క్యాంటీన్లు మూతపడిన తీరు గురించి ఆయన ఆరా తీశారు. పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్న ఈ క్యాంటీన్లను వెంటనే మరమ్మత్తులు చేయించాలని ఆదేశించారు. త్వరలోనే వీటిని తెరిచి మళ్లీ పేదలకి తక్కువ ధరకే భోజనం అందిస్తామని స్పష్టం చేశారు. పింఛన్ల పెంపదలపై వృద్ధులు, మహిళలు ఆనందం వ్యక్తం చేస్తూ దగ్గుపాటి ప్రసాద్ కు మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ నిన్నటి వరకు రాష్ట్రం ఒక అంధకారంలో ఉందని ఇప్పుడు

మిగతా 4లో



## పేదల ఇళ్ల మాటున
# ప్రకాష్ రెడ్డి దోపిడీ కనిపిస్తోంది

03

**ఆయన చెప్పే మాటలకు.. వాస్తవానికి చాలా తేడా ఉంది..**

- అన్ని లెక్కలు బయటకు తీస్తాం.. పేదలకు న్యాయం చేస్తాం..
- రోడ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి
- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం
- గృహ నిర్మాణ, పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో సమీక్ష

**అనంతపురం, మేజర్ న్యూస్ :**
గత ఐదేళ్లలో పేదల ఇళ్ల మాటున కోట్ల రూపాయల దోపిడీ జరిగిందని మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చేసిన ఈ అవినీతి లెక్కలను బయటకు తీస్తామని ఆమె స్పష్టం చేశారు. శుక్రవారం రోజున ఆమె అనంతపురం క్యాంప్ కార్యాలయంలో పంచాయతీరాజ్, గృహ నిర్మాణ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉదయం పంచాయతీ రాజ్ అధికారులతో సమావేశమై.. నియోజకవర్గంలో నిధులు ఉండి పనులు చేయని రోడ్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ, జిల్లాపరిషత్, నాబార్డ్ నిధులతో మంజూరైన రోడ్ల వివరాల గురించి ఆరా తీశారు. పంచాయతీ రాజ్ శాఖ నుంచి డైరెక్టు గా మంజూరైన రోడ్లు ఎన్ని నిధులు ఎంత వరకు ఉన్నాయన్నది తెలుసుకున్నారు. మార్కెట్ యార్డ్ సెస్ నిధుల గురించి కూడా ఆరా తీశారు.



## రక్తదాతల సేవలు ఎనలేనివి

**ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :**
రక్తదాతల సేవలు ఎనలేనివని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, లక్ష్మీ రక్త దాతల సంఘం నేతృత్వంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వర్రావు, ఆర్ ఎం ఓ లు డాక్టర్ హేమలత, డాక్టర్ పద్మజ, డాక్టర్ సునీత లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదాతల సేవలు ఎనలేనివి అని కొనియాడారు. ప్రతి ఏడాది జూన్ 14 న ప్రపంచ రక్త దాతల దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. యువత రక్త దానం చేయడం అలవాటు గా మార్చుకోవాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొని దేశ పౌరులుగా గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సూపర్వైజర్ హరి ప్రసాద్, లక్ష్మీ రక్త దాతల సంఘం ఓం నాథ్ తదితరులు పాల్గొన్నారు.




**అతి త్వరలో**
# అన్నా క్యాంటీన్ ప్రారంభిస్తాం
**ఎమ్మెల్యే సురేంద్ర బాబు**



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం పట్టణంలో స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహం ముందు బళ్ళారి రోడ్డులో ఉన్న అన్నా క్యాంటీన్‌ను కళ్యాణదుర్గం శాసన సభ్యుల అమిలినేని సురేంద్ర బాబు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం అలానే పేదలకు అన్నం పెట్టే ఈ అన్నా క్యాంటీన్ ను కూడా ఆపేసిన చేతకాని ప్రభుత్వం అన్నారు. సిఎంగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేసిన 24గంటల్లోనే చరిత్రలో నిలబడిపోయే 5 సంతకాలు చేసిన ఘనత సిఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. అందులో ఒకటి అన్నా క్యాంటీన్ పునఃప్రారంభం ఫైల్ పై సంతకం చేయటం చాలా సంతోషం, అదే విధంగా మన కళ్యాణదుర్గంలో ఉన్న ఈ అన్నా క్యాంటీన్ ను వచ్చే జులై చివర్లో కాని ఆగస్టు మాసంలో కానీ పూర్తి చేసి పేదలకు అన్నం పెట్టె కార్యక్రమం త్వరలోనే మొదలు పెడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బోయలపల్లి కేశవ రెడ్డికి డాక్టరేట్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ఆంగ్ల అధ్యాపకుడిగా అనంతపురం నగరంలో వివిధ డిగ్రీ కళాశాలల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న బోయలపల్లి కేశవ రెడ్డి ప్రస్తుతం కడప ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. ఎన్హ్యాన్సింగ్ స్టూడెంట్ టీచర్ ఇంటరాక్షన్ త్రూ టాస్క్ బేస్డ్ టీచింగ్ అమాంగ్ అండర్ గ్రాడ్యుయేట్ స్టూడెంట్స్ ఆఫ్ సెలెక్ట్ డిగ్రీ కాలేజెస్ ఇన్ రాయలసీమ రీజియన్ అనే అంశంపై ఎస్ ఎస్ బి ఎన్ కళాశాల రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ కే. గోపాల్ రెడ్డి, జె.ఎన్.టి.యు. హుమానిటీస్ విభాగం ఆచార్యులు, డైరెక్టర్ ఉమెన్ ఎం పవర్మెంట్ ప్రొఫెసర్ వి.బి. చిత్ర పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకు గాను జేఎన్టీ యూనివర్సిటీ అనంతపురం డాక్టరేట్ ను ప్రధానం చేసింది. డాక్టర్ కేశవ రెడ్డిని కళాశాల ప్రిన్సిపల్ ఇతర అధ్యాపకులు అభినందించారు. ఈ సందర్భంగా ఇలా కింద స్థాయి నుంచి బాధలను ఎదిరించి పి.హెచ్.డి. సాధించిన డాక్టర్ కేశవ రెడ్డి ఎందరికో ఆదర్శమని అన్నారు.

## ఆలయ భూముల కౌలుకు బహిరంగ వేలం

### దేవాలయానికి సమకూరిన రెట్టింపు ఆదాయం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బూదగవి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయానికి సంబంధించి భూముల కౌలుకు బహిరంగ వేలం నిర్వహించగా దేవాలయానికి రెట్టింపు ఆదాయం సమకూరిందని సమూహ ఆలయ కార్యనిర్వాహణాధికారి అంగదాల కృష్ణయ్య తెలిపారు. శుక్రవారం ఆలయ కార్యనిర్వాణాధికారి సాకే రమేష్ బాబు పర్యవేక్షణలో పటిష్ట పోలీసు బందోబస్తు నడుమ ఆలయ ప్రాంగణంలో వేలం నిర్వహించారు. ఆలయానికి చెందిన భూమి 44.29 ఎకరాలకు బహిరంగ వేలం నిర్వహించగా రూ.2,92,000లు ఆదాయం వచ్చినట్లు దేవదాయ శాఖ అధికారులు తెలిపారు. ఈ భూములకు గతంలో రూ.1,41,000ల ఆదాయం వచ్చినట్లు తెలిపారు. తాజాగా ఈ దపా నిర్వహించిన వేలంలో దేవాలయానికి రూ.లక్ష 51 వేల ఆదాయం అదనంగా సమకూరినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ సిబ్బంది నాగరాజు, లాలేష్, గ్రామస్తులు పాల్గొనగా ఉరవకొండ అర్బన్ సీఐ సురేష్ బాబు ఆధ్వర్యంలో పటిష్ట పోలీసు బందోబస్తు నిర్వహించారు.

## అంగన్వాడి బడిబాట జీవితానికి పూలబాట



**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** విడపనకల్లు మండల కేంద్రంలోని హావలికి గ్రామంలో అంగన్వాడీ బడిబాట చిన్నారుల జీవితానికి పూలబాటని విడపనకల్లు మండలం ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ అన్నారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు నిర్వహించే ఫ్రీ స్కూల్ కార్యక్రమం పట్ల పూర్తి అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పోషక విలువలతో కూడిన పోషిక ఆహారం అందించడం జరుగుతుంది అని తెలియజేశారు. ఆహ్లాదకరంగా ఆటపాటలతో చక్కని విద్య అందించే అంగన్వాడీ కేంద్రాలలో 2.5నుంచి 5సంవత్సరాల్లోపు పిల్లలను చేర్పించాలని కోరారు. అనంతరం గ్రామాల్లో వీరి వీధి తిరిగి చిన్న పిల్లల పేర్లు నమోదు చేస్తూ బడికి పంపవలసిందిగా తల్లిదండ్రులను అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు అంబికా నాగవేణి, శశికళ, రుద్రమణి, ఎం నాగవేణి, సుమిత్ర, పిల్లల తల్లిదండ్రులు హాజరయ్యారు.

### పలు అంగన్వాడి కేంద్రాల్లో

## 'అంగన్వాడి పిలుస్తోంది'



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మున్సిపాలిటి సెకండ్ సెక్టర్ 2లో సూపర్వైజర్ క్రిష్ణవేణి ఆధ్వర్యంలో బెంచికొట్టాల -2 అంగన్వాడి సెంటర్ నందు ప్రభుత్వ పాఠశాలలో సుభాష్ చంద్రబోస్ స్కూల్ నందు 'అంగన్వాడి పిలుస్తోంది' కార్యక్రమంను పాఠశాల హెచ్ఎం రమేశ్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మహిళ పోలీస్ (ఎంఎస్కె) లక్ష్మి, అంగన్వాడి వర్కర్స్, హెల్పర్, తల్లులు, పిల్లలు పాల్గోన్నారు. అలాగే శ్రీలంక కాలనీ అంగన్వాడి సెంటర్ నందు కూడా అంగన్వాడీ పిలుస్తుంది అనే కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే పిల్లలకు సర్టిఫికెట్స్‌ను వాళ్ల తల్లులను పిలిపించి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రేష్మ, హెల్పర్ ధనలక్ష్మి, తల్లులు, ప్రీస్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

### వేలాది విద్యార్థుల జీవితాలతో

## చెలగాటమాడడం ఆపాలి

### నీట్ ప్రవేశ పరీక్షలో అవినీతి అక్రమాలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జూన్ 4వ తేదీ నీట్ యు జి ప్రవేశపరీక్ష ఫలితాలు విడుదల అయ్యాయి. ఈ ఫలితాలపై వివిధ ప్రాంతాల విద్యార్థులు, తల్లిదండ్రులు అనేక ప్రశ్నలు లేవనెత్తారు. నీట్ యూజీ ప్రవేశ పరీక్ష నియమాలకు అనుగుణంగా దిద్దినప్పుడు సాధ్యం కాని ఆశ్చర్యం కలిగించే స్కోరును చాలామంది సాధించడం జరిగింది. అయితే ఎన్ టీ ఏ దీనికి చెబుతున్న సమాధానం చాలా విడ్డూరంగానూ, విచిత్రంగానూ అస్పష్టంగానూ ఉంది. వీరు చెబుతున్న సమాధానం ఏమనగా విద్యార్థులకు గ్రేస్ మార్కులను ఇవ్వడం జరిగిందని. కానీ ఈ సంవత్సరం విడుదల చేసిన స్కోరింగ్ నియమాలలో దీని ప్రస్తావన ఎక్కడా లేదు. ఒకే పరీక్షా కేంద్రంలో పరీక్ష రాసిన విద్యార్థులకు ఒకటే స్కోరు రావడం కూడా మరొక విచిత్రం. ఈ ప్రవేశ పరీక్ష నిర్వహణకు ముందే ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయనే మరొక ఆరోపణ కూడా ఉంది. అయితే దీనిపై పూర్తి విచారణ జరగలేదు. ఇప్పటికే కొద్ది మంది విద్యార్థులు ఫలితాలు సరిగా రానందున మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నారు. మొత్తంగా నీట్ ఫలితాలలో పారదర్శకత లేదని అవినీతి జరిగిందని ఎన్నో ఆరోపణలు వినిపిస్తున్నాయి.

రాష్ట్రస్థాయి ఉమ్మడి ప్రవేశ పరీక్షలలో అవినీతి జరుగుతోందని, వాటిని రద్దు చేస్తూ, ఆల్ ఇండియా స్థాయిలో నీటి యూజీ పరీక్షను అవినీతి రహితంగా ఉంటుందని తీసుకొని రావడం జరిగింది. అవినీతికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించకుండా కొత్త పరీక్షను ప్రవేశపెట్టడం వలన అవినీతి అంతం కాదని ఏ ఐ డి ఎస్ ఓ హెచ్చరించింది. నేడు ఇది వాస్తవం అని తేలింది. ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి మరియు మొత్తం పరీక్ష ప్రక్రియనే కమర్షియలైజేషన్ చేయడం ఫలితంగా వైద్య ప్రవేశ ప్రక్రియ మొత్తంగా నేడు కుప్పకూలబోతోంది. అమాయకమైన విద్యార్థులు నేడు ఇందులో బాధితులు. ఈ పరిస్థితులలో ఈ మొత్తం ప్రవేశ ప్రక్రియపై న్యాయ విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని ఏ ఐ డి ఎస్ ఓ కోరుతూ, ఈరోజు అనంతపురంలో నలంద జూనియర్ కాలేజ్ మరియు కే ఎస్ ఆర్ఉమెన్స్ జూనియర్ కాలేజ్ దగ్గర ప్రొటెస్ట్ నిర్వహించడం జరిగింది. దీనిలో పాల్గొన్నవారు సురేష్, చరణ్ తేజ్, మహమ్మద్, భవ్య తదితరులు పాల్గొన్నారు.




## అనంత జిల్లాకు మూడు కీలక మంత్రి పదవులు రావడం హర్షనీయం

### అనంతపురం బీసీ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు ఆవుల కృష్ణయ్య



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురము జిల్లాకు రాష్ట్ర నూతన మంత్రి వర్గంలో ఆర్థిక శాఖ మంత్రిగా ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, బిసి సంక్షేమ శాఖ మంత్రిగా పెనుకొండ ఎమ్మెల్యే సవిత, విద్య, వైద్య శాఖ మంత్రిగా ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ లకు మూడు కీలక శాఖలు కేటాయించడం పట్ల అనంతపురం బీసీ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య కృష్ణయ్య హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా అనంతపురం బీసీ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు ఆవులకృష్ణయ్య మాట్లాడుతూ... ఉమ్మడి అనంతపురం జిల్లాను అన్నివిధాలుగా అభివృద్ధి చెందాలంటే ముఖ్యంగా కావాల్సిన హార్థిక, విద్య, వైద్య, బిసి సంక్షేమం వాటికి ముగ్గురు మంత్రులు తమవంతు బాధ్యతగా కృషి చేస్తూ ముక్యంగా సాగు, త్రాగు నీరు తీసుకొచ్చి, పరిశ్రమలు ఏర్పాటుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు.ముగ్గురు క్యాబినెట్ మంత్రులకు పేరుపేరున కృతజ్ఞతలు తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు అభినందనలు

### పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన జనసేన పార్టీ ఇంచార్జ్ గౌతమ్ కుమార్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ కు ఉరవకొండ నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి గౌతమ్ కుమార్ అభినందనలు తెలిపారు. శుక్రవారం విజయవాడలోని మంత్రి స్వగృహంలో జనసేన పార్టీ నాయకులు గౌతమ్ కుమార్ రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్ కు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి పయ్యావుల కేశవ్ ను స్వయంగా కలిసిన ఆయన శాలువా కప్పి సన్మానించారు. తనను అఖండ మెజార్టీతో గెలిపించిన తేదేపా, భాజాపా, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలకు రుణపడి ఉంటానని, రాష్ట్ర మంత్రిగా తొలిసారి అవకాశం దక్కడం వెనుక నియోజకవర్గ ప్రజల కృషి ఎన్నటికీ మరువలేనిదని వారికి జన్మజన్మలా రుణపడి ఉంటానని కేశవ్ తెలిపారు. మంత్రిగా రాష్ట్రానికి సేవలు అందిస్తూ, నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని, అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటానని రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు.



## పాఠశాలలకు విద్యాకిట్లు పంపిణీ..

### మండల విద్యాశాఖ అధికారి 2 సాయి కృష్ణ..

**కూడేరు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థినీ విద్యార్థులకు కీట్స్ ను మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం నుండి వాహనాలు చేయడం జరిగింది. మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ ఆదేశాల మేర కు ప్రభుత్వం సరఫరా చేసిన విద్యార్థుల కానుకుల కిట్లు వస్తువులను పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, వంటి వాటిని వాహనాలు ఏర్పాటు చేసుకొని స్కూల్ పాయింట్ కి చేరవేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి పేద విద్యార్థికి ఉచితంగా విద్యార్థులకు సంబంధించిన ఆయా తరగతుల బాల బాలికలకు కిట్టు ను అందజేయడం జరుగుతుందని, రాష్ట్ర అధికారుల ఆదేశాల మేరకు స్టూడెంట్ కిట్టును పాఠశాలలకు చేరవేయాలని అందుకు అనుగుణంగా వాహనాలు ఏర్పాటు చేసుకుని తరలించడం జరుగుతున్నదని మండల విద్యాశాఖ అధికారి 2 సాయి కృష్ణ విలేకరులకు తెలియజేశారు కార్యక్రమంలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌లు వెంకటరమణ,ఆదిలక్ష్మి, శివప్రసాద, సురేంద్ర,నాగమణి, కుంటన్న పాల్గొన్నారు.

### ఆదోని ఎమ్మెల్యే పార్థసారథిని

## కలిసిన బిజెపి నాయకులు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా జాతీయ కార్యదర్శి ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఆదోని నియోజకవర్గం శాసనసభ్యులు పార్థసారథి వాల్మీకిను బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కొలిమి రామాంజనేయులు, బిజెపి సీనియర్ నాయకులు ఎం తిమ్మప్పలు మర్యాదపూర్వకంగా శుక్రవారం ఆదోనిలో కలిసి శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. బీజేపీ అభ్యర్థి గెలుపుకి కృషి చేసిన బీజేపీ కర్నూల్ జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠను మరియు ఎన్డీఏ కుటమి టిడిపి నాయకులు గుడిసి రాములను, ఎంపిటిసిలను, సర్పంచులను కలసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



# అన్నదానం మహాదానం..

## నిత్య సురభి ట్రస్ట్ చైర్పర్సన్ నిర్మల మురళి


అన్నదానం చేస్తున్న ట్రస్ట్ చైర్పర్సన్ నిర్మల మురళి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి అన్నదానం చేశారు. ట్రస్ట్ సభ్యులు వాణిశ్రీ, శ్రీ బద్రీనాథ్ వారి పెళ్లి రోజు, ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. పెళ్లిరోజు, పుట్టినరోజు సంతోషకర రోజుల్లో పేదల ఆకలి తీర్చడం ఆనందంగా ఉందన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో మరింత మంది పేదలకు సహాయం చేయడానికి కృషి చేస్తామన్నారు. ఇవాళ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద దాదాపు 300 మంది పేదలకు అన్నదానం చేశామన్నారు. మా సంకల్పం మీ అభివృద్ధి నినాదంతో పేద ప్రజలకు సేవ చేస్తున్నామని, ట్రస్టు కార్యక్రమాలకు సహకరిస్తున్న ట్రస్ట్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వీలున్న ప్రతి ఒక్కరూ పేదల ఆకలి తీర్చాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు శేషాద్రి, శ్రీమతి సౌదామణి, సుబ్రహ్మణ్యం, సుబ్బారావు, కిష్టప్ప, ఓబుళపతి, రవికుమార్, లక్ష్మీనారాయణ, పల్లవి, నవ్య శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎల్కేపీలో సంగీత విభావరి..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** కల్లూరు సుబ్బారావు లలితకల పరిషత్ వారి సహకారంతో గాన గంధర్వులు పద్మశ్రీ ఎస్పీ బాలసుబ్రమణ్యం 78వ జయంతి సందర్భంగా మధుర గీతాల సంగీత విభావరి కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం 6 గంటలకు నిర్వహిస్తున్నట్లు సౌండ్ ఆపరేటర్ తలారి శ్రీనివాసులు తెలిపారు. చంద్ర సినీ ఆర్కెస్ట్రా వారి ఆధ్వర్యంలో ఈ సంగీత విభావరి జరుగుతుందన్నారు.

## ముఖ్యమంత్రి చేసిన 5సంతకాల మహత్తర ఘట్టాన్ని పురస్కరించుకొని స్వీట్లు పంచుకున్న టిడిపి నాయకులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గ శాసమసభ్యులైన గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు వారి సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి అధ్యక్షతన మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీఎం గా బాధ్యతలు చేపట్టిన వెంటనే చేసిన 5 సంతకాల మహత్తర ఘట్టాన్ని సాధించిన ఘనత సందర్భంగా గుంతకల్లు పట్టణ ఎన్టీఆర్ సర్కిల్ నందు సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కటింగ్ మరియు వృద్ధులకి పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బి.ఎస్.కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షుడు బండార ఆనంద్, మాజీ గుంతకల్లు మున్సిపల్ మాజీ చైర్మన్ అపర్ణ, గుమ్మనూరు వెంకటేష్, తలారి మస్తానప్ప, కోడిసిన, కౌన్సిలర్ ఉదడాల ప్రభాకర్, మాజీ కౌన్సిలర్ ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, అంజి, గుణశేఖర్, ముక్కనగారి రామాంజనేయులు, బండి శేఖర్, టీడీపీ, బీజేపీ, జనసేన సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఐసా ఆధ్వర్యంలో చేగువేరా జయంతి వేడుకలు..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** చేగువేరా జయంతి సందర్భంగా ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి సభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ ఎమ్మెల్యే లిబరేషన్ జిల్లా కార్యదర్శి వలి, పైసా రాష్ట్ర అధ్యక్షులు వేమన హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చేగువేరా ఉద్యమ స్ఫూర్తిని విద్యార్థులు అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ ఎమ్మెల్యే లిబరేషన్ పార్టీ నాయకులు పరుశురాముడు, ఏఐఎస్ఎ నాయకులు బాలకృష్ణ, గిరి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# దోమల నియంత్రణ మనందరి బాధ్యత

## - పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** దోమల నియంత్రణ మన అందరి బాధ్యత అని మలేరియా, డెంగ్యూ లాంటి విష జ్వరాలు సోకకుండా దోమల నియంత్రణకు అవసరమైన చర్యలు పాటించాలని పంచాయతీ గౌస్ సాహెబ్, ఉరవకొండ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి తెలిపారు. శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా వారు పట్టణంలోని పలు ప్రాంతాల్లో పరిసరాల పరిశుభ్రతకు చర్యలు చేపట్టారు. మురుగు కాలువల్లో పేరుకుపోయిన పూడికను తీసి బయటి ప్రాంతాలకు తరలించారు. అపరిశుభ్రత నెలకొన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ వేయించారు. మురికి నీటి నిల్వలు ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వదిలారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని వైద్య ఆరోగ్య సిబ్బంది, ఐదు సచివాలయాల అడ్మిన్ లకు సూచించారు. ప్రతిరోజు రోడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, సాయంత్రం వేళల్లో క్రమం తప్పకుండా ఫాగింగ్, స్ప్రేయింగ్ పనులు చేపట్టాలని పారిశుధ్య సిబ్బందికి తెలిపారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా వ్యాధులు ప్రబలకుండా ప్రతి శుక్రవారం పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ వసతి గృహాల్లో మూలాతిన్ పౌడర్ వేయించారు. విష జ్వరాలకు కారణమైన దోమల లార్వా నిర్మూలనకు పలు మురికి నీటి ప్రాంతాల్లో అబేటు ద్రావణాన్ని పిచికారి చేయించారు. పట్టణంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, పారిశుద్ధ కార్మికులతో కలిసి మలేరియా వ్యతిరేక మాసోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, పంచాయితీ పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# పేదల ఇళ్ల మాటున ప్రకాష్ రెడ్డి దోపిడీ కనిపిస్తోంది

▸▸ మొదటి పేజీ తరువాయి

పెండింగ్ బిల్స్ ఎన్ని ఉన్నాయన్నది తెలుసుకున్న తర్వాత నిధులు ఉన్న చోట నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. వర్షాకాలంలో రోడ్లు దెబ్బతినే అవకాశం ఉందని..తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు...

### గృహ నిర్మాణలపై సీరియస్ ఫోకస్...

రాప్తాడు నియోజకవర్గంలో గత ఐదేళ్లలో మంజూరైన ఇళ్ల గురించి పరిటాల సునీత ప్రత్యేకంగా దృష్టి సారించారు. పేదలకు చిరకాల స్వప్నంగా ఉన్న ఇళ్ల విషయంలో జరుగుతున్న నిర్లక్ష్యం, అవినీతి మీద ఆమె సీరియస్ గా ఫోకస్ పెట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం సాయంత్రం గృహ నిర్మాణశాఖ అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. అసలు నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఎన్ని ఇళ్లు మంజూరయ్యాయి.. వాటి నిర్మాణ పరిస్థితి ఏంటి.. అలాగే ఇళ్ల నిర్మాణం కోసం జరిగిన భూసేకరణ గురించి తెలుసుకున్నారు. ఇన్ని రోజులు నియోజకవర్గంలో పాతిక వేలకు పైగా ఇళ్లు నిర్మించారని గొప్పలు చెప్పుకున్న మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవం అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత అన్నారు. వాస్తవంగా నియోజకవర్గానికి గత ఐదేళ్లలో మంజూరైన ఇళ్లు 15445 కాగా.. ఇందులో పూర్తైన ఇళ్లు కేవలం 6169 మాత్రమే ఉన్నాయన్నారు. వివిధ దశల్లో ఉన్న ఇళ్లు 4186ఉంటే.. అసలు ఇంకా పునాది కూడా పడని ఇళ్లు 5090 ఉన్నాయన్నారు. కానీ ప్రకాష్ రెడ్డి తన రాక్రీట్ సంస్థ ద్వారా వందల కోట్ల రూపాయలు దోపిడీకి పాల్పడ్డారన్నారు. పేదల ఇళ్ల మాటున ఆయన చేసిన అవినీతి ఇప్పటి వరకు బయటకు రాకుండా చూశారని.. కానీ వాటి లెక్కలన్నీ మేము తేలుస్తామన్నారు. హౌసింగ్ శాఖ లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తే... ఒక మహిళా అధికారిని విచారణ అధికారిగా నియమించారన్నారు. ఆమె ఇచ్చిన రిపోర్ట్ ఏమైందంటే.. ఇప్పటి వరకు సమాధానం చెప్పే వారు కూడా లేరన్నారు. నియోజకవర్గంలో ఇళ్లు పూర్తి కాకుండానే కోట్లలో బిల్లులు మంజూరు చేసిన విషయం బయటపడుతోందన్నారు. సిమెంట్ టన్నులకొద్దీ వైసీపీ నేతల స్వప్రయోజనాలకు చేరిందని.. త్వరలోనే వీటి గురించి అన్ని వివరాలు బయటకు తీస్తామన్నారు.

# ఉదయం చూశారు... మధ్యాహ్నం పనులు మొదలు పెట్టారు

## ఎమ్మెల్యే అమిలినేని పని తీరు పట్ల ప్రజలు హర్షం



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** అన్న క్యాంటీన్ పునః ప్రారంభకు సంభందించిన పనులు కళ్యాణదుర్గంలో మొదలు పెట్టారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఉదయాన్నే పరిశీలించి మధ్యాహ్నం పునః ప్రారంభనికీ పనులు మొదలు పెట్టడం పట్ల నియోజకవర్గం ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అన్న క్యాంటిన్ పునః ప్రారంభం అయితే వేలాది మందికి ఆకలి తీరనుంది.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు జక్కిరెడ్డి శుభాకాంక్షలు..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా నియమితులైన జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు జనసేన సీనియర్ నాయకులు జక్కిరెడ్డి ఆదినారాయణ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా జనసేన పార్టీ తరపున మంత్రులుగా నియమితులైన నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ లకు శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు జక్కిరెడ్డి ఆదినారాయణ పేర్కొన్నారు.

# మండల పరిధిలోని పాఠశాలలకు విద్యార్థుల కిట్‌లు పంపిణీ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప స్థానిక ఎంఆర్సి కార్యాలయం నుండి ఎన్ గుండ్లపల్లి కాంప్లెక్స్ పాఠశాలకు శుక్రవారం విద్యార్థుల కిట్ లు పంపించడం జరిగింది. మండల విద్యాధికారులు మల్లారెడ్డి, హరికృష్ణ తెలిపారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ ఎన్. గుండ్లపల్లి కాంప్లెక్స్ పరిధిలోని ఉన్న పాఠశాలలకు మరియు బెలుగుప్ప కాంప్లెక్స్ లో పరిధిలో ఉన్న కొన్ని పాఠశాలలకు విద్యార్థులకు(బ్యాగ్స్, టెస్ట్ బుక్స్, నోట్ బుక్స్, బెల్ట్ తదితర వస్తువులు) ఉన్న కిట్ లను శుక్రవారం పంపించడం జరిగిందని అలాగే గంగవరం కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలకు మరియు కాలువపల్లి కాంప్లెక్స్ పరిధిలో ఉన్న పాఠశాలలకు శనివారం రోజు విద్యార్థుల కిట్లను పంపించడం జరుగుతుందని విద్యాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో 'ఎన్టీఆర్ భరోసా పెన్షన్ స్కీమ్'పై సమీక్ష సమావేశం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు శుక్రవారం వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్ లతో ఎంపీడీవో సుబ్బరాజ్ సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని 14 గ్రామ సచివాలయలలో పనిచేయుచున్న వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్లతో 'ఎన్టీఆర్ భరోసా పెన్షన్ స్కీమ్' (ప్రభుత్వం త్వరలో నెంబర్ 43 తేదీ 13/ 06 /24) పై నూతన ప్రభుత్వం నుండి జారీ చేయబడిన నూతన మార్గదర్శకాలు మరియు తదితర అంశాలపై చర్చించడం జరిగిందని ఎంపీడీవో సుబ్బరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్స్ హరిత, దస్తగిరి, సాయిరాం, శివ రుద్ర, వెంకటరమణ, అమర్నాథ్, శివప్ప, సాయి శ్రీ, రామ్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానం మానవత్వానికి ప్రతీక

## నగర మేయర్ మహమ్మద్ వసీం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి రక్తదానం చేసేందుకు ముందుకు రావడం మానవత్వానికి ప్రతీక అని నగర మేయర్ మహమ్మద్ వసీం కొనియాడారు.ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని నగర పాలక సంస్థ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ లో మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్యల చేతుల మీదుగా రక్తదాతలను సన్మానించారు.ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ నగర పాలక సంస్థ లోని పలువురు సిబ్బంది పదుల సార్లు రక్తదానం చేయడం అభినందనీయమన్నారు.రోడ్డు ప్రమాదాలకు గురైన వారు, అనారోగ్యానికి గురై అత్యవసర పరిస్థితుల్లో సరైన సమయానికి రక్తం దొరక్క చాలామంది ప్రాణాలు కోల్పోతుంటారని రక్తదానం చేసి ప్రాణదాతలు కావల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.బ్లడ్ డోనర్స్ గ్రూప్ ని వాట్సాప్ లో క్రియేట్ చేసి అత్యవసర బాధితులకు అండగా నిలవాలని మేయర్ వసీం సూచించారు.ఈ సందర్భంగా నగర పాలక సంస్థ లో పనిచేస్తూ పదుల సార్లు రక్తదానం చేసిన సిబ్బందిని శాలువాలు కప్పి మెమెంటో లతో సత్కరించారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు బాలాంజినేయులు,అనిల్ కుమార్ రెడ్డి,అడిషనల్ కమిషనర్ హరిబాబు,ఈఈ సూర్యనారాయణ,వైసీపీ నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.




# జిల్లా కలెక్టర్ నుంచి అవార్డు అందుకున్న ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ప్రపంచ రక్తదాతల దినోత్సవ సందర్భంగా ఇండియన్ సొసైటీ అనంతపురం శాఖ వారు రక్తదాత శిబిరం ఏర్పాటుచేసిన సభ్యులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. అందులో భాగంగా 2023 వార్షిక సంవత్సరం ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అనంతపూర్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో అనేక రక్తదాన శిబిరాలు, రక్తదానంపై అవగాహన కార్యక్రమాలు,పచ్చదనం పరిశుభ్రత లాంటి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నందుకుగాను అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ చేతుల మీదుగా ఎస్సార్ ఎడ్యుకేష నల్ సొసైటీ సహాయ కార్యదర్శి ఎస్. స్వప్న మోమెంటు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ చైర్పర్సన్ కాపు భారతి ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వహిస్తున్న సామాజిక సేవల గురించి ప్రత్యేకంగా కొనియాడారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం శాఖ మంత్రిగా నియమితులైన విశాఖ జిల్లా పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనితకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి.

అనంతపురం విద్య మేజర్ న్యూస్

# ఏపీ హంస అనంతపురం సిటి కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవం




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఏపీ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అనంతపురం సిటీ కార్యవర్గ ఎన్నికలు అప్ హంస అనంతపురం నగర శాఖ కార్యవర్గ ఎన్నికలు గురువారం సాయంత్రం నగరంలోని పాత ఊరు సిడి హాస్పిటల్ నందు నిర్వహిం చారు. అసోసియేషన్ జిల్లా కన్వీనర్ ఎస్ మొహమ్మద్ షఫీ మరియు కోకిల చాముండేశ్వరి అధ్యక్షత న జరిగిన ఈ ఎన్నికల్లో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెపల్లి పామన్న ఎన్నికల పరిశీలకులగా వ్యవహరించారు. వెంకట కృష్ణమూర్తి, పి.లక్ష్మి లు ఎన్నికల అధికారులు గా వ్యవహరించారు. జిల్లా కన్వీనర్ ఈ ఎన్నికలను నిర్వహించారు. ఈ క్రింది వారు నగర కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ప్రసిడెంట్ గా కుళ్ళయ బాబు(ఫార్మశిస్ట్), అసోసియేట్ ప్రసిడెంట్ శోభా రాణి, (నర్సింగ్ కాలేజి బోధకురాలు), వైస్ ప్రసిడెంట్ లు గా అలివేల మంగమ్మ, (స్టాఫ్ నర్స్ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి) గిరిధర్ రెడ్డి( ఎం పి హెచ్ ఈ ఓ), రామాంజినేయులు, (మెడికల్ కాలేజి యూ డి సి),తిప్పే రుద్రమ్మ, (స్టాఫ్ నర్స్ జి జి హెచ్) అంజనమ్మ, (స్టాఫ్ నర్స్ జి జి హెచ్) సెక్రటరీ లు గా భక్తర్ అలీ ఖాన్, (డిప్యూటీ డీ ఎస్ ఓ) విశాలాక్షి, (ట్రైనింగ్ స్కూల్ Phn), లోకేశ్వర్ రెడ్డీ ,ఆర్గనైజింగ్ సెక్రటరీ ట్రెజరర్ గా ఎల్లప్ప, (ఎం పి హెచ్ ఈ ఓ ట్రైనింగ్ స్కూల్), జాయింట్ సెక్రటరీ లు గా .సుదర్శన్ రెడ్డి (కాంపౌండర్ ఆయుష్) ఉమాదేవి, (స్టాఫ్ నర్స్ మెడికల్ కాలేజి )జమున స్టాఫ్ నర్స్ సంధ్య అరుణ,(స్టాఫ్ నర్స్ ఫ్యామిలీ ప్లానింగ్) మంజుల దేవి( డీ ఐ ఒ ఆఫీస్ అటెండర్)ఎంపిక అయ్యారు. హంస జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ వైద్యారోగ్య శాఖా ఉద్యోగులు సమస్యల పరిష్కారం కోసం అందరూ ఏకమవ్వాలన్నారు. సంఘావిష్కరణ నుండి తోడుగా నిలుస్తున్న వైద్యారోగ్య ఉద్యోగులు, నిజాయితీపరులు ఉద్యోగుల డిమాండ్ల సాధనలో నిర్విరామంగా సేవలందించగలిగిన వారికి మాత్రమే కార్యవర్గంలో అవకాశం కల్పించడం జరిగిందని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖలో వైద్య సిబ్బంది సమస్యలు, ఎదురవుతున్న ఇబ్బందులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి సత్వరమే పరిష్కరించడం జరుగుతుందన్నారు. వైద్య ఉద్యోగులకు అండగా ఏపీ హంస రాష్ట్ర, జిల్లా, తాలూకా కార్యవర్గాలు అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు.

## దళారీల మాటలు

# నమ్మి మోసపోవద్దు

▸▸ మొదటి పేజీ తరువాయి

చంద్రబాబు రూపంలో వెలుగు వచ్చిందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఐదు హామీల మీద ఆయన సంతకాలు చేశారని అన్నారు. ఇప్పటివరకు జగన్ ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్ట్ కూడా భర్తీ చేయలేదన్నారు. కానీ చంద్రబాబు ఒకేరోజు 16,347పోస్టులు భర్తీ చేసేలా తొలి సంతకం చేశారన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ ఒక పిచ్చి తుగ్లక్ చర్య అని.. అందుకే ఆ చట్టాన్ని చంద్రబాబు రద్దు చేస్తూ రెండవ సంతకం చేశారన్నారు. 60 లక్షల మందికి పైగా వృద్ధులు, వికలాంగులకు మేలు చేకూర్చే విధంగా పింఛన్ల పెంపుపై మూడో సంతకం చేశారన్నారు. పేదల ఆకలి తీర్చే విధంగా అన్న క్యాంటీన్లను తెరచుకునేలా చేస్తూ నాలుగో సంతకం చేశారని దగ్గుపాటి అన్నారు. తక్కువ ధరకే పేదలకు మూడు పూటలా భోజనం అందించే అన్న క్యాంటీన్లను జగన్ కక్షపూరితంగా మూసివేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు యువతలో ఉద్యోగ నైపుణ్యాలు పెంపొందించేందుకు స్కిల్ సెన్సెస్ పై ఐదో సంతకం చేశారన్నారు. ఇక నుంచి రాష్ట్రంలో ఒక సుపరిపాలన చూస్తారన్నారు. అలాగే నగరంలో కొందరు నాయకులు పదవులు, బదిలీలు ఇతర పనులు చేయిస్తామని.. నా పేరు చెబితే ఎవరూ నమ్మవద్దన్నారు. అలాంటివి మీకు ఎదురైతే నా దృష్టికి తీసుకుని రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు గంగారామ్, గాజుల ఆదేన్న, టిఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు పోతుల లక్ష్మీ నరసింహులు, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంఘ తేజస్విని, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సాలర్ భాష, నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, 12 వ డివిజన్ కార్పొరేటర్ జనబలం బాబా ఫక్రుద్దీన్, మాజీ కార్పొరేటర్లు గుర్రం నాగభూషణం, పావురాల చంద్రశేఖర్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి లక్ష్మీనరసింహ, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి, టిడిపి మాజీ నగర అధ్యక్షుడు కృష్ణకుమార్, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచిహరి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, రాయలసీమ బలిజ సంఘం యువజన అధ్యక్షుడు తొండపాటి రమేష్, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మోహన్ బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కుళ్లయప్ప, సురేంద్ర, కొండా, డిష్ ప్రకాష్, మున్సిపల్ అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనుభవానికి అందలం..

## ఆర్థిక మంత్రిగా పయ్యావుల కేశవ్..

### అత్యంత ప్రాధాన్యత బాధ్యతలను అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

### అభినందనలు తెలిపిన టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** మూడు దశాబ్దాల అనుభవానికి అందలం లభించింది. వాక్చాతుర్యం.. వివిధ శాఖలపై విశేష అవగాహన పట్టు కలిగిన ఉరవకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ కు తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన క్యాబినెట్ లో అత్యంత క్రియాశీలకమైన ఆర్థిక శాఖను అప్పగించి కేశవ్ సమర్థతకు పట్టం కట్టారు. తొలిసారి మంత్రివర్గంలో చోటు తగ్గించుకున్న కేశవ్ కు ఉరవకొండ నియోజకవర్గ ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. ఉరవకొండ నియోజకవర్గం ప్రజల తరపున అనంతపురం జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ చౌదరి మంత్రి కేశవ్ కు శుభాకాంక్షలు తెలిపారు. పయ్యావుల కేశవకు మంత్రి పదవి రావడం పట్ల ఆయన తన హర్షాన్ని వ్యక్తం చేశారు. ఇక ఉరవకొండ నియోజకవర్గం రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మారబోతుందని శ్రీధర్ చౌదరి పేర్కొన్నారు.



# పెన్షన్ పెంచినందుకు ముఖ్యమంత్రి చిత్రపటానికి బెలుగుప్ప తాండాలో పాలాభిషేకం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తాండ గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెన్షన్ రూ.4000లకు పెంచినందుకు గిరిజన అవ్వ, తాతలు చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన విధంగా అవ్వ తాతలకు 4000రూపాయలు పెన్షన్ పెంచినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ గత ఐదేళ్ల వైఎస్ఆర్సిపి ప్రభుత్వం గిరిజనులను మోసం చేసిందని, ఇప్పుడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో గిరిజనులకు మంచి జరుగుతుందని అలాగే ప్రజలకు చెప్పిన హామీలన్నీ కచ్చితంగా నెరవేరుస్తాడని తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అవ్వ, తాతలు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లక్ష్మీబాయి, ప్రభాకర్ నాయక్, సీనా నాయక్, గోవింద నాయక్, లాలూ నాయక్, విజయ్ నాయక్, ప్రసాద్ నాయక్, శివుడు నాయక్, టిడిపి సోషల్ కార్యకర్త ప్రవీణ్ కుమార్ నాయక్ అవ్వ తాతలు పాల్గొన్నారు.



# చోరీకి పాల్పడ్డ దొంగ అరెస్ట్

### – 30 తులాల బంగారు 35 వేల నగదు స్వాధీనం
### – కేసును 24 గంటల్లోనే చేదించిన వన్ టౌన్ పోలీసులు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : కప్ బోర్డ్ వుడ్ వర్క్ చేసుకొనే కుర్రాడు విలాసవంతమైన జీవితానికి అలవాటు పడ్డాడు. ఇంకెముంది పనులేకపోయినా ఎంజాయిగానే జీవితాన్ని అనుభవిం చాలనుకొన్నాడు. ఆన్ లైన్ లోన్ల ద్వారా వచ్చే యాప్ లలో స్థోమతకు మించి అప్పులు చేశాడు. అప్పులు చుట్టుముట్టేటప్పటికి చూసిన ఇంటికే కన్నం పెట్టాడు. వాటిని అమ్ముకోబోయి అరెస్టు అయ్యారు. అవసరానికి ఆన్లైన్ అప్పులు చేసేవారు కొందరైతే..... విలాసవంతమైన జీవితం కోసం యువత అప్పులు చేసి తిప్పలు తెచ్చుకుంటోందని ప్రజలు వాపోతున్నారు. కన్నం వేస్తే కటకటాల పాలు కావాల్సిందేనని ఈ ఘటన రుజువు చేస్తోంది. అనంతపురం రూరల్ మండలం నందమూరి నగర్ కు చెందిన షేక్ ఖాజాపీర్ అలియాస్ షారుక్ ఇళ్లలో ఉన్న షెల్ఫ్ లో చిన్న క్యాష్ కబోర్డు వుడ్ వర్క్ చేసేవాడు. రెండు నెలల క్రితం అనంతపురం నగరంలోని భవానీనగర్ లో లతా రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి దంపతుల ఇంట్లో వుడ్ వర్క్ చేశాడు. దంపతులు ఇద్దరు ఇంటికి తాళం వేసి నగరంలోని రైల్వే ఫీడర్ రోడ్డులో ఉన్న తమ ఎలెక్ట్రికల్ షాపుకు చేరుకున్నారు. అప్పటికే ఆ ఇంటి సమీపంలో కాపు కాసిన ఖాజా, ఆ దంపతులు షాపుకు వెళ్లిపోయే దాన్ని క్షుణ్ణంగా గమనించి, కొద్ది దూరంలో తన బైక్ ను ఉంచి... మాస్క్ ధరించి ఇంటిడోర్ కు ఉన్న బోల్ట్ మెంచి, తలుపు పక్కనే ఉన్న కిటికీ అద్దం పగులగొట్టి యూరోపా లాక్ ను చేతితో ఓపెన్ చేసి షెల్ఫ్ లో చిన్న కబోర్డులో ఉన్న 30 తులాల బంగారం, 50 వేల నగదు దొంగలించారు. దొంగలించిన బంగారాన్ని ముత్తూట్ ఫైనాన్స్ లో తాకట్టుకు సిద్దమవుతున్న సమయంలో పోలీసులకు సమాచారం వచ్చి నిందితుడిని అరెస్టు చేశారు. ఈ నెల 13న మధ్యాహ్నం 3 గంటలకు వచ్చిన ఫిర్యాదును 24 గంటలలోపే నిందితుడిని అరెస్టు చేసిన అనంతపురం వన్ టౌన్, నాల్గవ పట్టణ సిఐలు రెడ్డప్ప, ప్రతాప్ రెడ్డి, ఎ.ఎస్.ఐ నాగేశ్వరరెడ్డి, కానిస్టేబుల్స్ దాస్, ఆసిఫ్, మహమ్మద్, మురళీధర్ లను జిల్లా ఎస్పీ గౌతమిశాలి అభినందించారు.

## పొగ తాగడం వద్దు.. జీవితమే ముద్దు

### – పొగాకు ప్రపంచ వ్యతిరేక దినోత్సవం వక్తలు పిలుపు

నల్లమాడ, మేజర్ న్యూస్ : ప్రపంచ పొగాకు వ్యతి రేక దినోత్సవం సంద ర్భంగా మే నెల 31 నుంచి జూన్ నెల 21వ తేదీ వరకు వివిధ రూపా లలో కార్యక్ర మాలు నిర్వహించడం జరుగుతుందని అందు లో భాగం గానే శుక్ర వారం డీసీఎం త్రిలోక నాథ్, రెడ్డిపల్లి పి హెచ్ సి వైద్య అధికారి డాక్టర్ గనే నాయక్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగ న్వాడి కార్యకర్తలు ఆశా, కార్యకర్తలు



వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొగాకు వద్దు జీవితమే ముద్దు. సిగరెట్ పొగ జీవితా నికి సెగ, పొగాకు తాగ డం క్యాన్సర్ తెచ్చు కోవడం వంటి రోగాల బారిన పడకుండా ఉండాలంటే పొగాకు లో వాడకుండా ఉండా లన్నారు. పొగాకు తాగడం వలన అనేక రకాలైన జబ్బులు ప్రాణాంతకంగా మారు తాయన్నారు. తీపి, క్యాన్సర్ గుండె సంబం ధించిన జబ్బుల సోకి మనిషికి ప్రాణం వీటిని దూరం చేసుకునేందుకు కౌన్సిలింగ్ సెంటర్కి వెళ్లి సలహాలు సూచనలు తెలుసు కొని పాటించనున్నారు. అనంతరం పొగాకు ముట్టనని అందుకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించి పొగాకు నివారణ కోసం పాటుపడతావని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ ఓ రామాంజనేయులు, వైద్య సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొ న్నారు.

## ఎమ్మెల్యే శ్రావణిశ్రీని కలసిన నాయకులు

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : శింగనమల నియోజక వర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ను శుక్రవారం పలువురు నాయకులు పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే ని కలిసిన వారిలో దళిత సంఘ నాయకుడు చిన్న ఆంజనేయులు, ఆంధ్రజ్యోతి బాబా, నరసాపురం కుల్లాయప్ప పాల్గొన్నారు.



### బాల్య వివాహాల రహిత రెవెన్యూ డివిజన్‌గా

# కదిరిని తీర్చిదిద్దుదాం : ఆర్డిఓ

### – పోస్టర్లను ఆవిష్కరించిన ఆర్డిఓ, డిఎస్పి, అధికారులు



కదిరిటౌన్, మేజర్ న్యూస్ : మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో శుక్రవారం రెవెన్యూ డివిజనల్ స్థాయిలో బాల్య వివాహాల నిరోధక చట్టం, బాల్య వివా హాల నియమ నిబంధ నలు గురించి, అలాగే బాలలపై లైంగిక దాడు ల నిరోధక చట్టాల పై స్థానిక ఆర్డీవో కార్యాలయంలో మండల స్థాయి గ్రామ స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్యసాయి జిల్లా అధ్య క్షులు గామహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ సంచాలకులు లక్ష్మీ కుమారి, ఆర్డీవో వంశీకృష్ణ , కదిరి డిఎస్పి శ్రీలత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముఖ్య అతిథుల తోపాటు ఆర్డీవో వంశీకృష్ణ మాట్లాడు తూ బాల్య వివాహాల నిరోధక చట్టం ఆంధ్ర ప్రదేశ్ బాల్య వివాహాల నియమ నిబంధనలు కదరి రెవెన్యూ డివి జన్లో అమలు జరిగేలా చర్యలు తీసుకుంటా మని తెలియజేశారు. అంతేకాకుండా ప్రతి గ్రామంలోనూ బాల్య వివాహాలను నిరోధిం చాలని తెలియ జేశారు. గ్రామస్థాయిలో బాల్యవివాహాల మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని అందరి మండల అధి కారులకు తెలియజే శారు. అంతేకాకుండా ప్రతి 15 రోజులకు ఒకసారి బాల్య వివాహాలకు సంబం ధించి, బాలల చట్టాల కు సంబంధించి సమ న్వయం జరిగేలా అన్ని లైన్ డిపార్ట్మెంట్లు పని చేసేలా చర్యలు తీసు కుంటామని తెలియజే శారు. డి.ఎస్.పి శ్రీలత మాట్లాడుతూ హాజరైన ప్రతి అధికారి బాల్య వివాహాలు, బాలల చట్టాల పైన అవగా హన పెంపొందించు కోవాలని, అలాగే గ్రామ స్థాయిలలో ఈ బాలల చట్టాల గురించి ప్రతి స్కూళ్లలోనూ తెలియ చేయాలని తెలియ జేశారు. అంతేకాకుం డా బాల్య వివాహాల నిరోధక చట్టం ప్రకారం పోలీస్ ఆఫీసర్లు అంద రు అధికారులకు అందుబాటులో ఉండి సమన్వయం చేసుకొని బాల్యవివాహాలను నిలుపుదల చేయడం జరుగుతుందని తెలి యజేశారు. లక్ష్మీ కుమారి పథక సంచా లకులు మహిళాభి వృద్ధి సంక్షేమ శాఖ మాట్లాడుతూ బాల్య వివాహాలు నిలుపుదల చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని బాల్య వివాహాలు జరుగుతు న్నాయని, వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 చేయాలని సూచిం చారు. ఈ కార్యక్ర మంలో డిసిపిఓ మహేష్ బాల్య వివాహాల నిరోధక చట్టం పైన పిపిటి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కదిరి రెవెన్యూ డివిజన్ పరిధిలోని తాసిల్దార్లు, ఎంపీడీవోలు ఎంఈఓ లు, ఎస్సైలు, కదిరి సిడిపిఓ రాధిక, నల్లచెరువు సిడిపిఓ, ప్రొటెక్షన్ ఆఫీసర్లు నాగలక్ష్మి, మురళి, రెడ్స్ స్వచ్ఛంద సంస్థ భానుజా, వీఆర్వో లు ,పంచాయతీ సెక్రటరీలు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

### బక్రీద్ పండుగను మత సామరస్యంతో

# ప్రశాంత వాతావరణంలో జరుపుకోండి

### – జిల్లా ఎస్పీ గౌతమిశాలి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : బక్రీద్ పండుగను మత సామరస్యంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ గౌతమిశాలి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ లో బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం మత పెద్దలు, పోలీసు అధికారులతో ఎస్పీ గారు ఈరోజు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముస్లిం మత పెద్దలతో ముఖాముఖి మాట్లాడారు. ఏవైనా ఇబ్బందు లుంటే తెలుసుకుని పరిష్కరించాలనే ఉద్దేశ్యంతోనే ఈ సమావేశం నిర్వహించామని ఎస్పీ తెలిపారు. అనంతపురం జిల్లా... మత సామరస్యానికి ప్రతీక అని, జూన్ 17వ తేదీ బక్రీద్ పండుగను ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంతోషంగా జరుపుకోవాలన్నారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే వార్తలపై అప్రమత్తంగా ఉండాలని, ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే పోలీస్ అధికారులకు తెలియజేయా లన్నారు.

అనంతపురంలో ముస్లింలు ఎక్కువగా ఉన్నారని... బక్రీదు పండుగను అన్ని మతాల వారు పరస్పరం సహకరించుకొని సోదర భావంతో పండుగను జరుపుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడ ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని భద్రతా ఏర్పాట్లు చేపట్టామన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతపురంలో ఉన్న జంతు వధశాలల నందు నీటి సమస్య పారిశుద్ధ్యం, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా మున్సిపల్, విద్యుత్ అధికారులు ఏర్పాట్లు చేసేలా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ సమావేశంలో అనంతపురం డీఎస్పీ టి.వి.వి ప్రతాప్, ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజ, సిఐ లు క్రాంతికుమార్, ధరణీకిశోర్, ప్రతాప్ రెడ్డి, ఆర్ఎస్ ఐ జాఫర్ , ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమానికి నూతన ప్రభుత్వంలో తొలి అడుగు – టిడిపి నాయకులు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :భావితరాల ఉజ్వల భవిష్యత్తు, అన్ని వర్గాల సంక్షేమం సమగ్ర అభివృద్ధి కోసం చంద్రబాబు నాయకత్వం లోని నూతన కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు తొలి అడుగు వేసిందని, భవిష్య త్తులో ప్రజాప్రయోజనార్థం మరిన్ని పథకాలు అందివ్వడం జరుగుతుందని మండల టిడిపి ఉపాధ్యక్షులు సూర్యశేఖర రాజు, కురవ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండి మల్లికార్జున, గుడ్డు మరి మురళి పేర్కొన్నారు. గత వైకాపా పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాల వారు నష్టపోయారని, అభివృద్ధి కుంటు పడడంతో పాటు నిరుద్యోగులు, సామాన్యులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని వర్గాల వారు ఎదుర్కొన్న ఇబ్బందులను తొలగిస్తూ మొదటి రోజే ఐదు పథకాలకు సంతకం చేయడం జరిగిందన్నారు. ఉద్యోగ ఉపాధి కల్పన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఎదురు చూస్తున్న ఉపాధ్యాయ ఉద్యోగాస్తుల కొరకు ఇచ్చిన హామీ మేరకు మొదటి సంతకముగా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కొరకు మెగా డీఎస్సీ ప్రకటించడం, రైతులకు ఆందోళన కలిగించిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, సామాజిక పింఛన్లు సొమ్ము పెంపు, చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర సంక్షేమం అభివృద్ధి కోసం ఎన్నికల సమయంలో కూటమి ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుంద న్నారు. రాష్ట్రం అన్ని రంగాలలో సమగ్ర అభివృద్ధి సాధిస్తూ ఇతర రాష్ట్రాలకు మార్గదర్శిగా నిలుస్తుందని తెలిపారు.

## నేడు నల్లమాడ వారపు సంత వేలంపాట

నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ మేజర్ పంచాయతీ కేంద్రమైన నల్లమాడ లో నిర్వ హించే వారపు సంత సుంకుము వసూలు చేసుకోవడానికి సంవ త్సరం పాటు వెసులు బాటుతో వేలంపాట నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ రమావతి భారతి బాయి, పంచాయతీ కార్యదర్శి జనార్దన్ రెడ్డిలు తెలిపారు. వారపు సంత వేలం పాటలో పాల్గొనే ఔత్సాహకులు డిపాజిట్ సొమ్ము రూ. 20,000 చెల్లించి వేలం పాటలో పాల్గొన వచ్చునన్నారు. ఈ వేలం పాటలో అధిక మొత్తంలో పాడిన ఔత్సాహకునికి సంవ త్సరం పాటు సంత నిర్వహణ గేటు వసూలు చేసుకోవడా నికి ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం అవకాశం ఉంటుం దన్నారు. ఈ అవకాశాన్ని వినియో గిం చుకోవాలని కోరారు.

# అవినీతి దౌర్జన్యాలు భరించలేక ప్రజలు ఓడిస్తే..

## ఈవీఎంలపై నిందలు వేస్తారా?

**-మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పై బిజెపి నాయకులు ధ్వజం**



**ధర్మవరం మేజర్ న్యూస్ ..** కేతిరెడ్డి.... మీ అవినీతి అక్రమాలు దౌర్జన్యాలు భరించలేక విసుగెత్తిన ప్రజలు ఘోరంగా ఓడిస్తే ఓటమిని భరించలే క, ఈవీఎంలపై నిందలు వేసి తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి చూస్తావా అంటూ బిజెపి నాయకులు ఫైర్ అయ్యారు. శుక్రవారం స్థానిక బిజెపి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సాగే ఓబులేసు జింక చంద్రశేఖర్ అసెంబ్లీ కన్వీనర్ గోపాల్ రెడ్డిలు వైసిపి తీరును ఎండగట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి ఈవీఎంలపై సామాజిక మాధ్యమాల్లో విమర్శించడంపై తమదైన శైలిలో బిజెపి నాయకులు విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో జగన్ ధర్మవరంలో కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అరాచకాలు ప్రజా వ్యతిరేక విధానాలు భరించలేక ప్రజలుత్వమా ఓటుతో బుద్ధి చెప్పారన్నారు. అయితే కేతిరెడ్డి తన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఈవీఎంలపై అబాండాలు వేయడం అతని దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. తమ వల్లే ఓడిపోయామని విషయాన్ని పక్కనపెట్టి ప్రజలను మభ్యపెట్టడానికి మీరు చేస్తున్న మాయలు కట్టి పెట్టాలన్నారు. మీరెన్ని ఆరోపణలు చేసిన ప్రజలు మీ మాటలను ఆలకించే పరిస్థితిలో లేరని అందుకు సార్వత్రిక ఎన్నికల ఫలితాలే రుజువు చేశాయన్నారు. 2019 ఎన్నికలలో వైసిపి ప్రభుత్వం 151 సీట్లు సాధించారన్నారు. అప్పుడు మేము ఈవీఎంలపై టాంపరింగ్ జరిగిందని చెప్పవచ్చా అని వారు ప్రశ్నించారు. చదువుకున్న వారు ఎవరైనా విషయ పరిజ్ఞానం ఉంటే ఇలాంటి వాక్యాలు చేయరని వారు పేర్కొన్నారు. కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి చదువుకున్న అజ్ఞాని కావడం వల్లనే ఈవీఎంలపై బురద చల్లే ప్రయత్నాలకు పూనుకుంటున్నారన్నారు. ఈవీఎంలపై టాంపరింగ్ చేశారని చెప్పడానికి ప్రయత్నించిన ప్రజలు వినడానికి సిద్ధంగా లేరన్నారు. ప్రజలు ముక్తకంఠంతో మిమ్ములను తిరస్కరించిన ఇంకా ఏదో మాయమాటలు చెప్పుకోవడానికి ప్రయత్నించడం చూస్తుంటే దెయ్యాల మీద వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. ఇప్పటికైనా అబాండాలు మాని నువ్వు చేసిన తప్పుల వల్లే ప్రజలు ఓడించారని చెప్పుకుంటే నియోజకవర్గ ప్రజలు సంతోషపడతారని వారి పేర్కొన్నారు. ఇప్పటికైనా ఎన్డీఏ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని వారు హితో పలికారు.

## చట్టాలపై అవగాహన సదస్సు



**రొద్దం, మేజర్ న్యూస్ :** మండలంలోని పెద్దపల్లి గ్రామంలో అనంత సొసైటీ సీఈఓ లావణ్య, అధ్యక్షురాలు తహసిన్ బి ఆధ్వర్యంలో శుక్రవారం చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు, గృహహింసపై మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించారు. అనంత శక్తి సొసైటీ సిబ్బంది ఒక నాటిక రూపంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో రమీజా, పావని, కిష్టమ్మ, న్యాయ సలహా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కరావులపల్లిలో 'మన అంగాన్వాడీ పిలుస్తోంది'



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలం, కరావులపల్లి తాండాలో అంగన్వాడీ కేంద్రం నందు సీడీపీవో ఆదేశాల మేరకు 'మన అంగన్వాడీ పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 3 సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడి కేంద్రంలో పేరు నమోదు చేయించడం ఈ కార్యక్రమం ముఖ్యఉద్దేశం. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో తల్లుల సమావేశం నిర్వహించి, సెంటర్ నందు జరిగే ప్రి స్కూల్ కార్యక్రమాలపై చర్చించడం జరిగింది. గ్రామంలో తల్లులతో ర్యాలీ నిర్వహిస్తూ, 3సంవత్సరాలు నిండిన పిల్లల ఇంటికి వెళ్లి సెంటర్ నందు జరిగే ప్రి స్కూల్ కార్యక్రమాల పై అవగాహన కల్పించడం జరిగింది. పిల్లలకు మంచి అలవాట్లు నేర్పించడం, పౌష్టికాహారం అందించడం, బడికి వెళ్ళడానికి సంసిద్ధత కావించడం వంటి కార్యక్రమాలు మన అంగన్వాడీ సెంటర్ల నందు జరుగుతున్నాయి. అందువలన పిల్లలను అంగన్వాడీ కేంద్రం లో చేర్పించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి, కార్యకర్తలు జ్యోతి బాయి, పద్మబాయి, తల్లులు పాల్గొన్నారు.

## వయోజన బీసీజీ టీకాలు ఎంతో ఉపయోగకరం

**- డాక్టర్ దిలీప్ కుమార్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** వయోజన బీసీజీ టీకాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని డాక్టర్ దిలీప్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రావులచెరువు ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో ఎఫ్బిసి వైద్య చికిత్స పొందాలని తెలిపారు. వయోజన బీసీజీ టీకాలపై ప్రజలు అవగాహన చేసుకోవాలన్నారు. ఈ టీకా ను 60సంవత్సరాలు దాటిన వారికి, చక్కెర వ్యాధిగ్రస్తులకు, పొగాకు, సిగరెట్లు, తాగు వారికి, బరువు తక్కువ గల వారికి, టీబీవ్యాధి గతంలో వచ్చి నయమైన వారికి, వారి ఇంటి కుటుంబ సభ్యులుకు అందరకు కూడా వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ టీకా వేయడం వలన వ్యాధి నిరోధక శక్తి పెంచుతూ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. గర్భవతులు ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య చికిత్సలు పొందాలని, వివిధ పరీక్షలు చేయించుకోవాలని, గర్భవతులు తీసుకోవలసిన జాగ్రత్తలు, పౌష్టిక ఆహారం గురించి కూడా తెలియజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమములో మేలు మేరా అసిస్టెంట్ బ్రహ్మానందం రెడ్డి, ఏఎన్ఎం రేణుక, ఎమ్మెల్యే హెచ్చి పరిమళ, ప్రవీణ్ కుమార్, ఆశా వర్కర్లు సావిత్రమ్మ, సరస్వతి, నాగేంద్రమ్మ, నారమ్మ పాల్గొన్నారు.

# చేనేత రంగ అభివృద్ధికి సహకరించండి

**- కేంద్ర టెక్స్టైల్ శాఖ మంత్రిని కోరిన సత్య కుమార్ యాదవ్**



**ధర్మవరం మేజర్ న్యూస్..** చేనేతల కేంద్రమైన ధర్మవరాన్ని అభివృద్ధి చేయడానికి కేంద్రం నుండి సహాయ సహకారాలు అందించాలని కేంద్ర టెక్స్టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కోరారు. రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న సత్య కుమార్ యాదవ్ కు కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్ ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి సత్య కుమార్ గారు మాట్లాడుతూ ఎన్నికల్లో చేనేతలు తనపై ఎంతో నమ్మకంతో అండగా నిలిచి గెలిపించారని వారి రుణం తీర్చుకోవడానికి ధర్మవరంలో మార్కెటింగ్ వ్యవస్థ, టెక్స్టైల్స్ పార్క్, మెగా క్లస్టర్ మంజూరు చేసి పట్టు పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు సహకరించాల్సిందిగా ఆయన కోరారు. దీనిపై కేంద్ర మంత్రి స్పందిస్తూ ధర్మవరంలో చేనేత రంగం అభివృద్ధి కోసం తాను తప్పకుండా సహకరిస్తానని, కేంద్ర ప్రభుత్వం నుండి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని భరోసా ఇచ్చారు. అలాగే సత్య కుమార్ కోరిక మేరకు అతి తొందరలోనే ధర్మవరానికి వస్తానని హామీ ఇచ్చారనీ మంత్రి పేర్కొన్నారు.

### వైద్యరంగానికి అంకిత భావంతో సేవ చేస్తా

తనకు దక్కిన వైద్య ఆరోగ్య శాఖ కుటుంబసంక్షేమం, వైద్యవిద్యశాఖలకు అంకితభావంతో సేవ చేస్తానని ఆశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ శుక్రవారం ట్విట్ చేశారు. సత్యకుమార్యాదవ్కు చం ద్రబాబు మంత్రివర్గంలో కీలక శాఖ దక్కడంపై హర్షం వ్యక్తం చేశారు. తనకు కేటాయించిన ఆరోగ్యం, కుటుంబసంక్షేమం, వైద్యవిద్య శాఖలో నాకు దక్కడం గౌరవంగా బావిస్తున్నానన్నారు. నాపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన బీజేపీ పెద్దలు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఆయన కృతజ్ఞతలు తెలి పారు. నన్ను నమ్మి ఎమ్మెల్యేని చేసిన ధర్మవరం నియోజకవర్గ ప్రజలేకాకుండా మంత్రిగా రాష్ట్ర ప్రజలకు సదా వారిసేవలో ఉంటూ అంకితబావంతో సేవచేయడానికి కట్టుబడి ఉన్నానని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతి వ్యక్తి ఆరోగ్యం, శ్రేయస్సును మెరుగు పరచడానికి అవిశ్రాంత కృషిచేయడానికి ముందుం టానన్నారు. తనకు దక్కిన శాఖపై పూర్తిగా పట్టుసాధించి ఆశాఖ రూపురేఖలను మార్చడానికి అన్ని ప్రయత్నాలు చేస్తానన్నారు. ప్రతి వ్యక్తికి ఆరోగ్యం ఎంతో అవసరమని, అటువంటి ఆరోగ్యాన్నికాపాడే శాఖ తనకు కేటాయించడం మరచి పోలేని అనుభూతి అన్నారు. వైద్యఆరోగ్యశాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి ఆస్పత్రులలో ఉన్న లోటు పాట్లను సరిదిద్ది ప్రతి పేద సర్కారి వైద్యం అందేలా చేయడమే తన ప్రథమ కర్తవ్యమన్నారు

## కళాజ్యోతి మాజీ డైరెక్టర్ ఆకస్మిక మృతి

**- కళాజ్యోతి కార్యవర్గం సంతాపం**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కళాజ్యోతి మాజీ డైరెక్టర్, రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయుడు ఊకా అశ్వత్థ నారాయణ శుక్రవారం ఆకస్మిక మృతి చెందారు. ఈ సందర్భంగా కళాజ్యోతి కార్యవర్గం గౌరవ అధ్యక్షులు వెంకటనారాయణ, అధ్యక్షులు నారాయణ, కార్యదర్శి రామకృష్ణ, డైరెక్టర్లు వారి స్వగృహానికి వెళ్లి, పూలమాలవేసి, శ్రద్ధాంజలి ఘటించి కుటుంబానికి సంతాపమును తెలియజేశారు. ఈ సందర్భంగా కళాజ్యోతి కార్యవర్గం వారు మాట్లాడుతూ ఊక అశ్వత్త నారాయణ కళాజ్యోతికి ఎనలేని సేవలు చేయడం జరిగిందని, వారి సేవలు మరుపు రానివని తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనవహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సింగనమల రామకృష్ణ, జగ్గా వేణుగోపాల్, సుంద రేషన్, రమేష్ బాబు, పళ్లెం వేణుగోపాల్, పెద్దారెడ్డి, రాంప్రసాద్, మధుసూదన్, గూడూరు మోహన్ దాస్, తదితరులు పాల్గొన్నారు.

## బూదిలిలో మలేరియా మాసోత్సవాలపై ర్యాలీ



గోరంట్ల, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బూదిలి గ్రామంలో గోరంట్ల వైద్యాధికారి డా శృతి ఆధ్వర్యంలో హిందూపూర్ మలేరియా సబ్ యూనిట్ సిబ్బంది శివన్న, గంగాధర్ మరియు ఆరోగ్య కార్యకర్తలు, ఆషాలు, ఎంఎల్హెచ్పిలు ర్యాలీ నిర్వహించారు. మలేరియా దోమలు వల్ల వస్తుందని, అలాగే డెంగ్యూ, చికన్ గున్యా, ఫైలేరియా, మెదడు వాపు జ్వరము వస్తాయని వైద్యాధికారి తెలిపారు. వర్షాకాలంలో దోమలు నిల్వ వున్న నీటిలో గ్రుడ్లు పెట్టి లార్వాలు ద్వారా పెరిగి రక్తం పీల్చి జ్వరాలు కలిగిస్తాయని తెలియజేశారు. గ్రామంలో పాఠశాల ఆవరణంలో ర్యాలీ మరియు సమావేశం నిర్వహించి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించాలని ఇంటిలోని మంచినీటి తొట్టెలను శుభ్రం చేసి దోమ లార్వాలను తొలగించాలని వైద్యాధికారి తెలియజేశారు. దోమ తెరలు వాడాలని, జ్వరం వచ్చిన వెంటనే రక్త పరీక్ష చేయించుకోవాలని తెలియజేశారు. ఇంటి పరిసరాలలోని పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పాత రోళ్లలోని మంచినీటిని తొలగించాలని తెలియజేశారు. గ్రామాలలో ఈ నెల ఆఖరి వరకు మలేరియా మాసోత్సవాలు జరుగుతాయని, ఆరోగ్య కార్యకర్తలు అవగాహన ర్యాలీ కల్పిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల అరోగ్య కేంద్ర ఆరోగ్య విస్తరణాధికారి టివి రమణ, సిబ్బంది సి విజయభాస్కర్, అరుణమ్మ, ప్రశాంతి, దివ్య, ప్రత్యూష, శ్రావణి, రమ్య ఆశా కార్యకర్తలు ముంతాజ్, వెంకటలక్ష్మి, లక్ష్మి నరసమ్మ, గంగులమ్మ, సుశీల పాల్గోన్నారు.

## ప్రజా బలమున్న నాయకులకు సముచిత స్థానం

**- బీజేపీ అధికార ప్రతినిధి భాస్కర్ రెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రజా బలమున్న నాయకులు సత్యకుమార్ యాదవ్, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిలకు మంత్రి పదవుల కట్టబెట్టి సముచిత స్థానం కల్పించడం పట్ల బీజేపీ అధికార ప్రతినిధి ఎర్రనాగు భాస్కర్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. శుక్రవారం బీజేపీ నాయకులతో కలసి విజయవాడలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్,క్రీడా రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డిలను కలసి శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాలైన పుట్టపర్తి జిల్లా, అన్నమయ్య జిల్లాల నుండి శాసనసభకు ప్రాతినిధ్యం వహిస్తూ మంత్రులుగా భాద్యతలు స్వీకరించిన కూటమికి చెందిన ఇరువురు నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో ఆయాప్రాంత అభివృద్ధికి కృషిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు మల్లెమ్ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబు మెగా డీఎస్సీ ఫైలుపై సంతకం చేయడంపై యూత్ నాయకుల హర్షం

నల్లమాడ, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి పదవి చేపట్టిన వెంటనే మొదటి సంతకం మెగా డీఎస్సీ పై ఉద్యోగాలు ఫైల్ పైన సంతకం, అభినందనీ యమని పుట్టపర్తి నియోజకవర్గ తెలుగు యువత నాయకులు నియోజకవర్గ నాయ కుడు ఓబుల రెడ్డి, నల్లమాడ మండలం యూత్ నాయకులు శివ ప్రసాద్ రెడ్డి , కార్య దర్శులు మధుసూదన్ రెడ్డి ,మహేశ్వర్ రెడ్డి, పవన్ కుమార్ నాయ కులు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా 16 వేలకు పైగా ఉపా ధ్యాయ ఉద్యోగాలు విడుదల చేయడం జరిగిందని, గత ప్రభు త్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి ఒక్క ఉపాధ్యాయ పోస్ట్ కూడా భర్తీ చేయలేని అసమర్ధ పాలనకు ప్రజలు చరమగీతం పలికార న్నారు. చంద్రబాబు నాయు డు మొదటి సంతకమే మెగా డీఎస్సీ ఫైల్ పైన చేయడం ఆంధ్ర రాష్ట్ర యువత భవిష్యత్తుకు గ్యారెంటీ ఇవ్వడం జరి గిందన్నారు. ప్రజల ఆశ యాలను అనుగుణం గానే ముఖ్యమంత్రి పాలన సాగుతుంద న్నారు.

## మెగా డీఎస్సీపై హర్షం..



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పదవి చేపట్టిన వెంటనే మొదటి సంతకం మెగా డీఎస్సీ పై ఉద్యోగాలు ఫైల్ పైన సంతకం, అభినందనీయమని రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి అంబులెన్స్ రమేష్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు మాట ఇవ్వడం జరిగింది. ఆ మాట నిలబెట్టుకుంటూ నేడు 16,347 డీఎస్సీ పోస్టులు భర్తీకి మొదటి సంతకం చేయడం చాలా ఆనందకరం అన్నారు.

## ఎమ్మెల్యే కందికుంటను సన్మానించిన బంజార సంఘం నాయకులు



కదిరి, మేజర్‌న్యూస్ : పట్టణంలోని ఆర్అండ్‌బీ బంగ్లా నందు శుక్రవారం కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌ను ఆలిండియా బంజార సంఘ నాయకులు గజమాలతో ఘనం గా సన్మానించారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్ర సాద్ గెలుపొందడంపై నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గత 20 సంవత్సరాలుగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ నియోజకవర్గంలోని బంజారాల సంక్షేమానికి, అభివృద్ధి కోసం పాటు పడ్డారని, ఎమ్మెల్యేగా గెలుపొందడంతో బంజారాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తారని, తండాలలో అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి చేస్తారని నాయకులు తెలిపారు. ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించామన్నారు. కార్యక్రమంలో బంజార సంఘ నాయకులున్నారు.

## పాము కాటుతో వ్యక్తి మృతి..

తలుపుల, మేజర్ న్యూస్ :మండలం లోని గంజివారి పల్లి ఎస్సీ కాలనీకి చెందిన బాలపోగు గంగాద్రి (43) అనే కౌలు రైతు గురువారం పాము కాటు తో మృతి చెందా డు. కౌలుకు తీసుకున్న వేరుశనగ పొలం లో పని చేస్తుండగా పాము కాటు వేసింది. హుటా హుటిన కదిరి ప్రభు త్వాసుపత్రి కి తరలిం చారు. వైద్యుల సూచ న మేరకు మెరుగైన వైద్యం కోసం అనం తపురం ప్రభుత్వాసు పత్రి కి తరలిస్తుండగా పరిస్థితి విషమిస్తుండడంతో మార్గ మధ్యంలో బత్తలపల్లి ఆర్టిటి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందాడని వైద్యులు తెలిపినట్లు మృతుడి బంధువులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమా రులు ఉన్నారు. కూలి పనులతో పాటు కౌలుకు పొలం తీసుకుని వ్యవసాయం చేసుకునే గంగాద్రి మృతితో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది. ప్రభు త్వం గంగాద్రి కుటుం బాన్ని ఆదుకోవాలని దళిత కాలనీ వాసులు కోరుతున్నారు.



## అంగన్వాడీ పిలుస్తోంది కార్యక్రమం

తనకల్లు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని కోటపల్లి, గొల్లపల్లి, చికటిమానిపల్లి, ముత్యాలవాండ్లపల్లి, కోటూరు అంగన్వాడీ కేంద్రా లలో శుక్రవారం అంగన్వాడీ పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్త బాగ్యమ్మ మాట్లాడుతూ పేద బాల బాలికలకు, గర్భవతులకు, బాలింతలకు పౌష్టిక ఆహారం అందించాలన్న ఉద్యేశంతో అంగన్వాడి కేంద్రాలను ప్రవేశపె ట్టారని వాటిని ప్రజలందరూ ఉపయోగించుకోవన్నారు. అందుచేత గ్రామములోని మూడు సంవత్సరాలు పిల్లలు పేర్లు నమోదు చేసుకోని వారికి పౌస్టికాహారం తో పాటు, విద్యను నేర్పించడం జరుగుతుందని తెలియ జేశారు. గ్రామాలలోని పుర వీధులలో తిరుగుతూ అంగన్వాడి పిలుస్తుంది అంటూ నినాదాలు ఇస్తూ అంగన్వాడీ కేంద్రం యొక్క ఆవశ్యకతను గ్రామ ప్రజలకు తెలియ జేశారు. మూడు సంవత్సరాలు



పైబడిన పిల్లలను అంగన్వాడీ కేంద్రాలాలలో చేర్పించాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు భగ్యమ్మ, సాయిలక్ష్మి, సుమియా, గంగ రత్నమ్మ, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ హెల్పర్లు పాల్గొన్నారు.

## సత్యకుమార్‌కు మంత్రి పదవి.. పాలనాదక్షతకు లభించిన గౌరవం..

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : సామాన్య కుటుంబంలో జన్మించి సమాజం పట్ల నిబద్ధత, బాధ్యత, తాను నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ఉండడం, బిజెపి సిద్ధాంతాల పట్ల నిబద్ధత కలిగి క్రమశిక్షణ కలిగిన కార్యకర్త స్థాయి నుండి కష్టించి జాతీయ కార్యదర్శిగా, మూడు రాష్ట్రాల ఇన్చార్జిగా సేవలందించి ప్రజలలో, పార్టీలో గుర్తింపు పొందిన కార్య దక్షుడు సత్య కుమార్ యాదవ్ ప్రతిభను సేవను గుర్తించిన ఎన్డీఏ కూటమి నాయకులు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య మంత్రిగా ఎంపిక చేయడం హర్షనీయమని బిజెపి రాష్ట్ర అగ్రికల్చర్ రీసెర్చ్ కో కన్వీనర్, బిజెపి మండల అధ్యక్షులు సోమల ప్రకాష్ హర్షం వ్యక్తం చేశారు. గతంలో వివిధ రూపాలలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా తనకు నిర్దేశించిన కార్యక్రమాలను విజయవంతం చేస్తూ, పార్టీకి సేవలందించి బిజెపిలో ఉన్నత స్థాయి పదవులు పొందిన సత్య కుమార్ యాదవ్, పలు స్వచ్ఛంద సంస్థల ద్వారా ప్రజలకు పలు సేవలందించారని, నేడు నేరుగా ప్రజలకు సేవలు అందించడానికి ప్రజాప్రతినిధిగా స్వల్ప వ్యవధిలోని రాజకీయ ప్రవేశం చేసి రాష్ట్ర మంత్రిగా ఎంపిక కావడం జరిగిం దని, ప్రజలు కూటమి



నాయకులు అందించిన అవకాశం మేరకు ప్రజలకు అకుంఠిత దీక్షతో సేవలందించి భవిష్యత్తులో మరింత ఉన్నతి స్థానానికి చేరుకోవాలని, ధర్మవరం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం, ప్రజా సంక్షేమం కోసం తన పాలనా దక్షితతో కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కొండకమర్లలో 'అంగన్వాడీ పిలుస్తోంది' కార్యక్రమం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని కొండకమర్ల 1,2 వాడి కేంద్రాల పరిధిలో అంగన్వాడీ పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొని రెండున్నర సంవత్సరాల నుంచి ఐదు సంవత్సరాలు లోపు చిన్నారులకు అంగన్వాడీలో విద్యాబోధన చేయడం జరుగుతుందని, ఐసిడిఎస్ అధికారుల ఆదేశాల మేరకు బడిబాట పేరుతో అంగన్వాడీ పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం చిన్నారులతో కలిసి అంగన్వాడి కార్యకర్తలు తల్లులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు రహమతున్నిసా, విజయమ్మ, ఆయాలు సరస్వతి రిహానా తదితరులు పాల్గొన్నారు.

## జస్టిస్ రంగారెడ్డి వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మదిగుబ్బ గ్రామం లో పుట్టి కష్టపడి చదువుకొని అంచెలంచెలుగా ఎదిగి హై కోర్ట్ జడ్జి గా భాద్యత నిర్వహించి పదవీ విరమణ అనంతరం మృతి చెంది 4 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా జస్టిస్ రంగారెడ్డి 4వ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ఆర్ధిక సహాయంతో సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో స్ధానిక ప్రభుత్వ ఆసుపత్రిలో నారాయణ సేవ(అన్నదానం) దాదాపు 300 మందికి వివిధ రకాల పిండి వంటలతో పంచి పెట్టమని సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ తెలిపారు. ఆయన ఇద్దరు కుమారులు వెంకట సుబ్బా రెడ్డి, హై కోర్ట్ అడ్వకేట్ వారి సతీమణి ఉమాదేవి,కరీంనగర్ జిల్లా జడ్జి గా రెండవ కుమారుడు డా.రమేష్ డాక్టర్ గా, హైదరాబాద్ లో స్థిర పడ్డారు. సొంత గడ్డ మీద మమకారం లో ఇక్కడ ఈ దినం నారాయణ సేవ నిర్వహించారు.

## కుందుర్పి సేవా ట్రస్ట్ సేవలు మరువలేనివి..

### – సన్మాన సభలో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు కితాబు

కుందుర్పి, మేజర్ న్యూస్ : మండలంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో కుందుర్పి సేవాట్రస్ట్ సేవలు మరవలేని అని జిల్లా కలెక్టర్ వినోద్‌తో పాటు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. కుందుర్పి మండలంలో సేవాట్రస్ట్ పేరుతో సామజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రాణాలు నిలిపెందుకు అవసరమైన రక్తాన్ని రక్తదాన శిబిరాలు ద్వారా సేకరిస్తూ తనదైన ముద్ర వేసుకుంది కుందుర్పి మండల సేవాట్రస్ట్ జిల్లా కేంద్రంలో శుక్రవారం రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కాపురామచంద్రారెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ చెర్మెన్ కాపుభారతి హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ కర్ణాటక సరిహద్దులో వెనుకబడిన కుందుర్పి మండలంలో రక్తదానంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ అనేకసార్లు రక్తదానం చేస్తూన్న ట్రస్ట్ నిర్వాహకులు సాగర్, భాస్కర్లను కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. వెనుకబడిన ప్రాంతంలో కుందుర్పి సేవాట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్తాన్ని సేకరిస్తూ నలుగురికి ఆదర్శంగా నిలవడం చాలా సంతోషం అన్నారు. అనంతరం సేవా ట్రస్ట్ నిర్వాహకులు సాగర్ భాస్కర్లను పూలమాలతో సత్కరించి మెమోటో, ప్రశంసాపత్రాన్ని అందించారు, ఈ సందర్భంగా సేవాట్రస్ట్ నిర్వహకులు మాట్లాడుతూ సేవాట్రస్ట్ కార్యక్రమాలు రాబోయే రోజుల్లో మరింతగా విస్తృతంగా నిర్వహిస్తామన్నారు. సేవా ట్రస్టు సభ్యులు భాస్కర్, సాగర్, చింటూ, అరవిందు, రాజు పాల్గొనడం జరిగింది.



# ప్రతి రక్తదాత ఒక నిజమైన హీరో

## – ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలి – జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రపంచ రక్త దాతల దినోత్సవం పురస్కరించుకొని అనంతపురం జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నగరంలోని ఓల్డ్ టౌన్ లో ఉన్న రెడ్ క్రాస్ సొసైటీ ఆఫీస్ లో శుక్రవారం రక్తదాన శిబిరాల నిర్వాహకులకు అభినందన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెడ్ క్రాస్ సొసైటీ అనంతపురం బ్రాంచ్ ప్రెసిడెంట్ మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, నగరపాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ మెంబర్ కాపు రామ చంద్రారెడ్డి పాల్గొన్నారు. జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్ పర్సన్ కాపు భారతి సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సప్తగిరి క్యాంపర్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో రెడ్ క్రాస్ సొసైటీ ఆవరణలో ఏర్పాటుచేసిన శుద్ధజల కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలని, రక్తదానం చేసిన ప్రతి ఒక్కరూ హీరోలే అని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ తమ వంతుగా రక్తదానానికి ముందుకు వచ్చి రక్తదానం చేయాలన్నారు. అలాగే భవిష్యత్తులో కూడా రక్తదానం శిబిరాలు నిర్వహించి ఎక్కువ మొత్తంలో రక్తం అందించి ప్రాణాపాయంలో ఉన్నటువంటి



వాళ్ళకి సకాలంలో రక్తం అందించి ప్రాణాలు కాపాడాలన్నారు. ముఖ్యంగా మహిళలు ప్రసవం సమయంలో రక్తం అందక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు, అలాంటి సమయంలో రక్తం అందించి తల్లి, బిడ్డ యొక్క ప్రాణాలను కాపాడాలని పేర్కొన్నారు. అలాగే రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధుల దృష్ట్యా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులను ఎదుర్కోవడానికి అందరూ సంసిద్ధంగా ఉండాలన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్ మాట్లాడుతూ రక్తదానం యొక్క ఆవశ్యకత వివరించి 2024 ప్రపంచ బ్లడ్ డోనర్స్ డే యొక్క ప్రధాన అంశం యొక్క అంశం థాంక్యూ బ్లడ్ డోనర్స్ అని తెలియజేశారు. రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కాపు భారతి మాట్లాడుతూ మీరు దానం చేసే ఒక యూనిట్ రక్తం




ద్వారా ముగ్గురు నిండు ప్రాణాలను కాపాడవచ్చన్నారు. రక్తం దానం చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ సంస్థకు తమ వంతుగా సేవలు అందించిన సప్తగిరి కాంపర్ వైస్ ప్రెసిడెంట్ హనీఫ్ ని, జిల్లా వైద్యాధికారి డా. ఈ.బి.దేవి మరియు డి.సి.హెచ్.ఎస్. డా.పాల్ రవికుమార్, డిఎల్ఏటీఓ అనుపమ జేమ్స్ ని, ఆలంబన జనార్ధన్ ని జిల్లా కలెక్టర్ సన్మానించడం జరిగింది. అలాగే గత సంవత్సరం కాలంలో రెడ్ క్రాస్ సొసైటీ యొక్క సంయుక్త ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో రక్తదాన శిబిరాలు నిర్వహించిన నిర్వాహకులకు జ్ఞాపికలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ సంస్థల ప్రతినిధులు, రెడ్ క్రాస్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు, రక్త దాతలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# కదిరి మునిసిపాల్టీని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేస్తాం

## – 743 ఇళ్లకు ఎలాంటి అనుమతులు లేకుండా కోట్ల వసూళ్లు – మూడు నెలలో కదిరి–రాయచోటి రోడ్డు పూర్తి
## – కెజీబీవీలలో సీట్లను పెంచాలని కలెక్టర్‌కు కోరాం.. – విలేకరుల సమావేశంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

కదిరి, మేజర్‌న్యూస్ : కదిరి మున్సిపాల్టీలో 743 ఇళ్లకు ఎలాంటి పర్మిషన్లు లేకుండా అక్రమంగా కట్టడాలను ప్రోత్సహించి ప్రజా ప్రతినిధి కోట్ల వసూలు చేశారని, దీనిపై పక్కా సమాచారం ఉందని ఈ అవినీతిపై విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరుతామని, అవినీతికి పాల్పడిన సొమ్మును రెవెన్యూ యాక్ట్ కింద వసూలు చేస్తామని, వచ్చే రోజులలో మున్సిపాల్టీని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేస్తామని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్అండ్‌బీ బంగ్లా నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ కదిరి నియోజకవర్గంలో ప్రధాన సమస్యగా ఉన్న కదిరి–రాయచోటి రోడ్డు నిర్మాణం మూడు నెలలో పూర్తి చేస్తామని ఎమ్మెల్యే కందికుంట తెలిపారు. గతంలో ఉన్న కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించి వారు నష్టపోకుండా మళ్లీ రీ టెండర్లు పిలిచి మూడు నెలల్లో నిర్మాణం పూర్తి చేసి వినియోగంలోకి తెస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ ప్రాంత ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని,తాను



కూడా ఈ రోడ్డుపై ప్రయాణిస్తూ ఇబ్బందులు పడినట్లు తెలిపారు. అలాగే కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో గ్రామీణ పేద విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారని, సీట్ల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని, కలెక్టర్ కూడా స్పందించారన్నారు. అంతే కాకుండా జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకొని సీట్లను పెంచితే జిల్లాలోని పేద విద్యార్థినులకు ఉపయోగంగా ఉంటుందని కలెక్టర్‌తో పేర్కొన్నామని, ఆ మేరకు కలెక్టర్ సైతం అలాగే చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నట్లు తెలిపారు. పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.రాష్ట్రంలో రాక్షస పాలనకు చమరగీతం ప్రజలు పాడారని, ఏదైతే చంద్రబాబు నాయుడుపై ప్రజలు నమ్మకం పెట్టుకొని చరిత్రలో నిలిచిపోయే స్థానాలు గెలిపించారని, వారి నమ్మకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నిలుపుకోవడంతో పాటు అభివృద్ధి చేయడంతోపాటు ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తారన్నారు. ఇచ్చిన హామీలలో భాగంగా మెగా డీఎస్సీతో పాటు మూసి వేసిన అన్నా క్యాంటిన్లు ప్రాంంభం, ఫించన్ల పెంపు త్వరలోనే అమలుకు శ్రీకారం చుట్టారన్నారు.అలాగే అమరావతి రైతులు చంద్రబాబుకు పూలవర్షం కురిపించారని, ముఖ్యమంత్రి చంద్రబాబు పరదాలు లేకుండా ప్రయాణం చేశారన్నారు. జగన్మోహన్‌రెడ్డిది కూల్చివేత పాలన అయితే.. ముఖ్యమంత్రి చంద్రబాబుది నిర్మాణ పాత్ర అని, ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టకనే సీఆర్‌డీఏ అధికారులతో అమరావతి నిర్మాణంపై చర్యలు చేపట్టారన్నారు. నేడు పేద, మధ్య తరగతి ప్రజలలో పండుగ వాతావరణ నెలకొందని తెలిపారు. ప్రజల అభివృద్దే మా లక్ష్యంగా పాలన అని తెలిపారు. సమావేశంలో నాయకులు పాల్గొన్నారు.

# సత్యకుమార్ యాదవ్‌కు ఆరోగ్య శాఖ మంత్రి పదవి కేటాయింపుపై హర్షం

కదిరి, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొందిన బీసీ సామాజిక వర్గానికి చెందిన సత్య కుమార్ యాదవ్ కు ఆరోగ్య శాఖ మంత్రి కేటాయించడం పట్ల బిజెపి కిసాన్ మోర్చా ఆర్గానిక్ సెల్ స్టేట్ కన్వీనర్ చింతా శరత్ కుమార్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పేద ప్రజలందరికీ ప్రజారోగ్యం అందుబాటు లోకి వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. మంత్రి సత్య కుమార్ తన అనుభవంతో కేంద్రం నుంచి అధిక నిధులు తీసుకొచ్చి రాష్ట్రంలోని పెండింగ్‌లో ఉన్న హాస్పిటల్స్ , వైద్య కళాశాల పూర్తి చేసే విధంగా కృషి చేయాలని కోరారు.

మంత్రి సత్యకుమార్ కి వైద్య ఆరోగ్యశాఖ కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
పెనుకొండ ఇన్‌చార్జ్, పెనుకొండ టౌన్,
పెనుకొండ రూరల్, పరిగి

## నాకు శుభాకాంక్షలు చెప్పేందుకు పూలహారాలు, శాలువాలతో రావద్దు

### – మొక్కలు, పుస్తకాలు, పెన్నులు తీసుకురండి
### – పార్టీ శ్రేణులకు, శ్రేయోభిలాషులకు, అభిమానులకు దగ్గుపాటి పిలుపు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : గత వారం రోజులుగా తనకు శుభాకాంక్షలు తెలిపేందుకు ఎంతో ఖర్చు వెచ్చించి పూల హారాలు, శాలువాలు తీసుకొస్తున్నారని దయచేసి ఇక వాటిని తీసుకురావద్దని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు, అభిమానులనుద్దేశించి ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. వారం రోజులుగా తనకు శుభాకాంక్షలు తెలిపేందుకు చాలా మంది వస్తున్నారని ఇది తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. కానీ ఎంతో ఖర్చు వెచ్చించి పులహారాలు, శాలువాలు తీసుకొని రావటం నాకు కొంత బాధ కలిగించిందని అన్నారు. ఇకపై వాటి స్థానంలో మొక్కలు, పుస్తకాలు, పెన్నులు తీసుకొని రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు పెంచాలన్న సందేశాన్ని ఇచ్చే విధంగా ఆయన నిర్ణయం తీసుకున్నారు. అలాగే పుస్తకాలు, పెన్నులు, తీసుకుని రావడం వల్ల పేద విద్యార్థులకు అవి అందించే వీలు ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. దయచేసి పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు ఇకపై తన వద్దకు వచ్చేటప్పుడు మొక్కలు, పుస్తకాలు, పెన్నులు మాత్రమే తీసుకొని రావాలని ఆయన కోరారు. నా విజ్ఞప్తిని మరోలా భావించవద్దని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు.

# రక్తదానం మహాదానం




**- రిటైర్డ్ జిల్లా అందత్వ నివారణ అధికారి డాక్టర్ నర్సింహులు**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రక్తదానం మహాదానమని రిటైర్డ్ జిల్లా అందత్వ నివారణ అధికారి డాక్టర్ నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్బిఐ కాలనీలోని మధు కంటి వైద్యశాలలో ప్రపంచ రక్త దాతల దినోత్సవం వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ జిల్లా ఆర్టిఓ హరినాథ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ నరసింహులు, హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు కులాలకు అతీతంగా రక్తదాన కార్యక్రమం మహా కార్యము అని తెలిపారు. ఒకరు ఇచ్చే రక్త దానం మరొకరికి ప్రాణదానం అవుతుందని తెలిపారు. రక్త దాతలు కండి, మరెన్నో ప్రాణాలను నిలబట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ప్రతి చుక్క రక్తము నేలకు వర్షము లాంటిదని, మనలోని రక్తం మరొకరికి రక్తదానం చేయడం వలన అది దైవ సేవ అవుతుందని తెలిపారు. రక్తదానానికి వెలకట్టలేనిమని, మానవతా విలువలను పెంపొందిస్తాయని తెలిపారు. మన కోసం బతుకుతే లాభం లేదు, పరుల కోసం జీవిస్తే పరమార్థం తెలిసినట్లే రక్తదానం చేయాలని తెలిపారు. మనిషిగా జన్మించినందుకు రక్తం ధారపోస్తే మరో ప్రాణం సగౌరవంగా ప్రాణాలను నిలిపే ఔషధంగా మారుతుందని తెలిపారు. సోదర భావం రక్త దానముతో ముడిపెట్టాలని, మానవత్వాన్ని చాటి మనిషిగా ఉండాలని తెలిపారు. ప్రాణం పోసే రక్త దాతలుగా అవ్వాలని మహాదాతగా సమాజంలో మంచి గుర్తింపు పొందాలని తెలిపారు. మనం ఇచ్చే రక్త దానం గర్భిణీలకు, బాలింతలకు, తల సేమియా బాధితులకు, ప్రమాదంలో అత్యవసర పరిస్థితుల్లో ఉన్న ప్రతి వ్యక్తికి ఎంతగానో రక్తం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిని డాక్టర్ నరసింహులు తోపాటు వారి సతీమణి జయశ్రీ కూడా పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు.

# టీజీని కలిసిన ధర్మవరం బీజేపీ నాయకులు



**ధర్మవరం మేజర్ న్యూస్** రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ను విజయవాడలో ధర్మవరంపట్టణానికి చెందిన బీజేపీ జాతీయ సభ్యులు అంబటిసతీశ్ కుమార్, సత్యసాయి జిల్లా బీజేపీ ఇన్చార్జ్ బాలక్రిష్ణయాదవ్ లు కలిసి శుబాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు వాణిజ్య, పరిశ్రమల మంత్రి భరత్ కు వారు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాకప్పి సన్మానించారు. కూటమి బలోపేతానికి సహకారాన్ని అందించాలని కోరారు.

# ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న చంద్రబాబు

**-ఎస్సీ సెల్ టిడిపి మండల అధ్యక్షులు వరదరాజులు**



**ధర్మవరం మేజర్ న్యూస్.** దివ్యాంగులకు పించన్ నెలకు రూ.6వేలు ఇస్తామని ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిలబెట్టుకున్నారని టీడీపీ ఎస్సీసెల్ ధర్మవరంమండల అధ్యక్షుడు రేగాటిపల్లి వరదరాజులు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఎన్జీఓహెూంలో విలేఖరులతో మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిధిగా వచ్చిన చం ద్రబాబునాయుడును ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందక్రిష్ణ మాదిగ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దివ్యాంగులకు రూ.3వేలు నుంచి రూ.6వేలకు పింఛన్ ను పెంచాలని అడగడంతో వెంటనే ఆయన హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు చం ద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత దివాంగులకు రూ.6వేలు పెంచుతూ జీఓ విడుదల చేయడం హర్షనీయమన్నారు.

# ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు హర్షనీయం

**-బార్ అసోసియేషన్**



**ధర్మవరం మేజర్ న్యూస్** ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దుచేస్తూ ముఖ్యమంత్రి నారా చం ద్రబాబునాయుడు సంతకం చేయడం హర్షనీయమని ధర్మవరం బార్అసోషియేషన్ అధ్యక్షుడు సుబ్బారావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం బార్ అసోషియేషన్ చాంబర్ లో ఆయన న్యాయవాదులతో కలిసి కేక్కట్ చేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ... గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా చేసే ల్యాండ్ టైటిలింగ్ యాక్టు తీసుకురావాలని విశ్వప్రయత్నాలు చేసిందని, దీనిని అన్ని వర్గాల ప్రజలు, న్యాయవాదులు వ్యతిరేకించామన్నారు. అన్న తే చంద్రబాబునాయుడు తాము అధికారంలోకి వస్తే ఈ చట్టాన్ని రద్దు చేస్తామనిఎన్నికల సమయంలో హామీ ఇచ్చారన్నారు. ఆ మాట ప్రకారం చంద్రబాబునాయ డుఈ చట్టాన్ని రద్దు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు క్రిష్ణమోహన్, దుర్గాప్రసాద్, రహంతుల్లా, సురేష్ చౌదరి బిల్లేరవి, గోపీక్రిష్ణ, గుంటప్ప, అబ్దుల్లా, నల్లప్ప, రామానాయుడు, భాస్కర్, మోహన్, నరేంద్ర పాల్గొన్నారు.

# చిత్తశుద్ధిలో చంద్రబాబుకు ఎవరూ సాటిలేరు..

**-ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**




**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** చెప్పింది చేసే చిత్తశుద్ధి, పేదల కష్టాలను పట్టించుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎవరు సాటి లేరు, రారన్నారు సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి పేర్కొన్నారు . శింగనమల మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ ఆవరణంలో మీడియాతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ... ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న వెంటనే మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు దస్త్రాలపై సంతకం చేయడమే అందుకు నిదర్శనమన్నారు. వాటితో పాటు పింఛన్ల పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, నైపుణ్యగణన దస్త్రాలపై సంతకాలతో అయిదేళ్ల తన పాలన పేదల సంక్షేమం, యువతరం సాధికారితకు ఎలాంటి ప్రాధాన్యం ఇవ్వను న్నారో స్పష్టమైన సంకేతాలిచ్చారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయాలను మనస్ఫూర్తిగాస్వాగతిస్తున్నామని, ఇదేస్ఫూర్తితో కూటమి ప్రభుత్వం నుంచి ప్రజలకు మంచి చేసే మరెన్నో నిర్ణయాలు రానున్నాయని అన్నారు. డీఎస్సీ ఆశావహుల కష్టాలు, కన్నీళ్లను దగ్గరగా చూసిన వ్యక్తిగా చంద్రబాబు 16 వేలకి పైగా పోస్టులతో డీఎస్సీని విడువల చేయడంతో నిరుద్యోగుల్లో ఒక పండగల వాతావరణం నెలకొందన్నారు. అలానే బ్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దుతో ప్రజల్లో తమ భూములు, ఆస్తులు భద్రం అనే భావన కలిగించారన్నారు. ఈ కార్యక్రమంలో డిసభ్య కమిటీ సభ్యులు కేశవరెడ్డి, ఆలం నర్స నాయుడు టిడిపి నాయకుల పాల్గొన్నారు.

# అరుణాచలంకు ప్రత్యేక బస్సులు

**- డిపో మేనేజర్ సత్యనారాయణ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణము నుండి ఈ నెల 22వ తేదీ పౌర్ణమి సందర్భంగా అరుణాచలం కు ప్రత్యేక ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేయడం జరిగిందని డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీ ఉదయం 6గంటలకు సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేయడం జరిగిందని, రాను పోను చార్జీలు 1400రూపాయలు మాత్రమే ఉంటుందని తెలిపారు. దర్శనానికి వెళ్ళవలసిన భక్తాదులు ఆన్లైన్లో గాని బస్టాండ్ రిజర్వేషన్ కౌంటర్లో గాని సీట్లు రిజర్వేషన్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని భక్తాదులు సద్వినియోగం చేసుకొని ఆర్టీసీ ఆదాయ అభివృద్ధికి తోడ్పడాలని వారు కోరారు. 'భగవంతుని సేవలో భక్తులు-భక్తుల సేవలో ఏపీఎస్ఆర్టీసీ' ఎల్లప్పుడు ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 6303151302 గాని 9959225859కు గాని సంప్రదించాలని తెలిపారు.

# ఉషోదయ ఆంగ్ల మాధ్యమ పాఠశాలను సీజ్ చేయాలి

**- రాయలసీమ విద్యార్థి యువజన సంఘం డిమాండ్**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయకుండా, అక్రమ ప్రవేశాలను ఆపాలని ప్రశ్నించిన రాయలసీమ విద్యార్థి యువజన సంఘం ప్రతినిధుల పట్ల అవహేళనగా మాట్లాడడం సహించరానిదని, విద్యార్థుల పట్ల అనుచిత వైఖరి ప్రదర్శించిన ఉషోదయ పాఠశాల యాజమాన్యం తక్షణ చర్యలు తీసుకోవాలని రాయలసీమ విద్యార్థి యువజన సంఘం నాయకులు భీమేష్, చిరంజీవి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఉషోదయ ఆంగ్ల మాధ్యమ పాఠశాల ముందు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తే వాటిని ప్రశ్నించే హక్కు విద్యార్థి సంఘాలకు ఉందన్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ముందస్తు ప్రవేశాలు జరపడాన్ని నిరసిస్తూ ఎన్నోసార్లు ఆందోళన చేపట్టినట్లు తెలిపారు. యూనిఫామ్, స్టేషనరీ అధిక ధరలకు అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రుల ను ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు మండిపడ్డారు. ఎలాంటి అనుమతులు లేకుండా హాస్టల్ నిర్వహణ, ఒకే చోట రెండు వేరు వేరు విద్యాసంస్థలు కొనసాగడం చట్ట వ్యతిరేక చర్యలుగా పేర్కొన్నారు. అర్హత లేని విద్యార్థుల చేత బోధన చేస్తున్నారని, నాణ్యమైన విద్యా బోధన చేయకుండా విద్యార్థుల నుంచి లక్షల్లో ఫీజులు దండుకున్నట్లు విమర్శించారు. ఉషోదయ ఆంగ్ల మాధ్యమ పాఠశాల యాజమాన్యం అక్రమాలపై జిల్లా స్థాయి, మండల విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకున్న పాపాన పోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే పాఠశాల యాజమాన్యం అనుసరిస్తున్న అవినీతి అక్రమాలపై విచారణ జరిపి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే విద్యార్థి సంఘాలను సమన్వయం చేసుకొని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని విద్యార్థి నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ విద్యార్థి యువజన సంఘం సభ్యులు మురళి, సతీష్, విజయ్, వంశీ, కిరణ్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** 132కెవి గుత్తి-గుంతకల్లు ఫీడర్ నందు మరమ్మత్తులు నిర్వహిస్తున్నందున శనివారం ఉదయం 11 నుండి 13వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ రవిచంద్రశేఖర్ తెలిపారు. ఈ కారణంగా ఉరవకొండ, విడపనకల్లు మరియు కణేకల్ మండలాల పరిధిలోని 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్లకు సరఫరా ఉండదన్నారు. లైన్ క్లియర్ పునరుద్దరణ అయిన తర్వాత యథావిదిగా విద్యుత్ సరఫరా చేయబడునని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- ఏబీవీపీ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్**




**తాడిపత్రి మేజర్ న్యూస్ :** తాడిపత్రి పట్టణంలో ఉన్న ప్రైవేటు,కార్పోరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి నిర్వహిస్తున్న కూడా విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఏబీవీపీ నాయకులు శుక్రవారం సమావేశం నిర్వహించి తెలియ జేసారు. ప్రతి విద్యా సంస్థలలో వేలకు వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని,ప్రతి విద్యాసంస్థలో వేలకు వేల రూపాయలు వసూలు చేస్తూ పుస్తకాల విక్రయం చేస్తు,ముందస్తు ఫీజుల పేరుతో విద్యాను వ్యాపార కేంద్రంగా మార్చారనిఏబీవీపీ తాడిపత్రి నగరకార్యదర్శి హరి నారాయణ మండిపడ్డారు.కావున ఇటువంటి విద్యాసంస్థలపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని వారు తెలియజేసారు. సమావేశంలో ఏబీవీపీ నాయకులు రాజు,మనోజ్,భాను తదితరులు పాల్గొన్నారు.

## కురుబ ప్రజాప్రతినిధులకు త్వరలో ఘన సన్మానం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలుగా ఎన్నికైన కురుబ ప్రజాప్రతినిధులకు త్వరలోనే అనంతపురంలో ఘన సన్మానం నిర్వహిస్తున్నట్లు జిల్లా కురుబ సంఘం అధ్యక్షులు తుప్పటి ఈశ్వరయ్య పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని కురుబ సంఘం కళ్యాణ మండపంలో జిల్లా కురుబ సంఘం ముఖ్య సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ఎన్నికైన మంత్రులు, ఎంపీలకు, ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు తెలిపారు. జూన్ చివరి వారంలో మంత్రి ఎస్ సవిత , హిందూపురం ఎంపీ బి కే . పార్థసారథి, , కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, తెలంగాణ చీఫ్ విప్ బీర్ల ఐలయ్యకు కురుబ సంఘం తరఫున ఘనంగా సన్మానించాలని సమావేశంలో తీర్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి కురుబ కురస్తులందరూ పార్టీలకతీతంగా విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం నాయకులు నాయకులు గంజె నాగరాజు , ప్రధాన కార్యదర్శి ఆవుల కృష్ణయ్య , వర్కింగ్ ప్రెసిడెంట్ భ్యాల్ల నాగేంద్ర , కోశాధికారి చిట్రా శీనయ్య, రాష్ట్ర ప్రచార కార్యదర్శి చిరుతల విఠల్ గౌడ్, పావురాల జగదీష్ , పామల్ల నారాయణస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు దివిటి సోమశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి గవ్వల రామక్రిష్ణ, యువత అధ్యక్షులు నీళ్లపాల రాజగోపాల్, ఎస్కేయూ రాగే రామకృష్ణ , భోగినేపల్లి రామకృష్ణ, ఆవుల కృష్ణ, యల్లప్ప, తదితరులు పాల్గొన్నారు .

## రక్తదాతల సేవలు మరువలేనివి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా అనంత రెడ్ డ్రాప్స్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం అనంత రక్తదాతల ప్రోత్సాహక ఆత్మీయ అభినందన కార్యక్రమం" హిందీ సేవాసదన్ మహా విద్యాలయ ప్రాంగణంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ప్రముఖ రచయిత, ఎస్ ఎస్ బి ఎన్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ రమేష్ నారాయణ , నగర డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య ,మెడికల్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ కోర్డినేటర్ డా.పరదేశీ నాయుడు , సాయి ట్రస్ట్ అధ్యక్షులు విజయ సాయి పాల్గొని రక్తదానం ప్రాముఖ్యత, ఆవశ్యకత గురించి వివరించారు. రెడ్ డ్రాప్స్ ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం అని ప్రసింశించారు. కార్యక్రమంలో భాగంగా రక్తదాన సేవలు అందించిన రక్త దాతలను, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను గౌరవిస్తూ, జ్ఞాపికలను బహుకరించి సన్మానించారు.ఈ కార్యక్రమం నిర్వాహణలో ట్రస్ట్ చైర్మన్ సర్దార్ వలి , ట్రస్టు లీగల్ అడ్వైజర్ రాజు ట్రస్ట్ సభ్యులు శేఖర్, షారుఖ్, పవన్ సాయి, మహమ్మద్, ఎమ్మెస్ రాజు, నవీన్, సాధక్ , స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రక్త దాతలు పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి..

### - డిఈఓ కార్యాలయం వద్ద దళిత సంఘాల ధర్నా

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని డిఇఓ కార్యాలయం వద్ద దళిత సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ ఎమ్మార్పీస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు యు రమణ ఆధ్వర్యంలో , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే పి నారాయణస్వామి, ఏం ఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు నాగేష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా శ్రీ చైతన్య, విశ్వ భారతి, భాష్యం, తదితర ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు అనుమతులు లేకుండా ధనార్జనే లక్ష్యంగా నిర్వహిస్తున్నారన్నారు. అనంతపురం మండలంలో చైతన్య స్కూల్ కు ఏడవ తరగతి వరకే అనుమతులు తీసుకొని పదవ తరగతి తరగతులు నిర్వహిస్తున్నారన్నారు. ఐకాన్, సిబిఎస్, సి బ్యాచ్, ఎస్ బ్యాచ్ పేర్లతో పెట్టుకుని లక్షలకు లక్షలు వసూలు చేస్తున్నారన్నారు. ఈ ఫీజులు చాలక పుస్తకాలు, యూనిఫామ్ లకు వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నారని విమర్శించారు. అనంతరం డిఇఓ బి వరలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు విద్యార్థి సంఘాలు.తరిమెల అనిల్,సిద్దు ,శంకర్ ,పకీరప్ప, ఆంజనేయులు ,మారుతి, శీనా,తదితరులు పాల్గొన్నారు.



# యువతకు రోల్ మోడల్ చేగువేరా



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నేటితరం యువతకు పోరాట యోధుడు చేగువేరా రోల్ మోడల్ అని సిపిఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి వలి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వేమన పేర్కొన్నారు. శుక్రవారం నగరంలో చేగువేర జయంతిని సందర్భంగా ఆ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేగువేరా లాటిన్ అమెరికా మొత్తం తిరిగి అక్కడి ప్రజలందరి బ్రతుకులు మార్చడం కోసం ,మెక్సికో లో క్యూబా విప్లవకారుడు ఫైడల్ కాస్ట్రోతో పరిచయం ఏర్పడి క్యూబా విప్లవంలో డాక్టర్ గా చేరాడన్నారు. దోపిడీకి గురవుతున్న ప్రజలకు విప్లవాత్మక మెడిసిన్ అవసరమని బావించి విప్లవకారుడుగా విప్లవ గెరిల్లా దళానికి నాయకుడు అయ్యడని తెలిపారు. 1959లో స్వాతంత్ర్యం పొందిన క్యూబాలో పరిశ్రమల మంత్రిగా, ప్రణాళిక సంఘం అధ్యక్షుడుగా, జాతీయ బ్యాంకు అధ్యక్షుడుగా, రక్షణ కేంద్రాల అదిపతిగా, ఆర్థిక, మైత్రీ బృందాల సబ్యుడిగా ఎన్నో బాద్యతలను 39సంవత్సరాల వయసులోనే నిర్వహించాడన్నారు. ఆయన పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా నాయకులు పరశురాముడు, ఏఐఎస్ఏ జిల్లా నాయకులు బాలకృష్ణ, జిల్లా విద్యార్థి నాయకుడు మురళి, పెద్ద ఎత్తు విద్యార్థులు పాల్గొన్నారు.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై హర్షం

అనంతపురం మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలలో ఇచ్చిన హామీకి అనుగుణంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తూ సంతకం చేయటాన్ని ఏపీ రైతు సంఘం జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేస్తుందని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తరిమెల నాగరాజు, చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రైతులలో తీవ్రమైన ఆందోళన కలిగించిందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా కేంద్ర ప్రభుత్వం, నీతి ఆయోగ్ ఆదేశాల మేరకు గత ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టం రైతులకు మేలు చేసే అంశాల కంటే, నష్టం కలిగించే అంశాలే ఎక్కువగా ఉన్నాయన్నారు. గడిచిన ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతులకు నష్టదాయకమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐదు సంతకాల్లో ఒకటి కావడంపై ఏపీ రైతు సంఘం జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైందని, గత సంవత్సరం జిల్లాలో ఏర్పడ్డ కరువు పరిస్థితుల నేపథ్యంలో రైతులు విత్తనాలు, ఎరువులు, ఖరీఫ్ పంటలు పెట్టుబడుల కొరకు తీవ్రమైన ఆందోళనతో ఉన్నారని, ఎన్నికలలో హామీ ఇచ్చినట్లుగా పంట పెట్టుబడుల కొరకు రైతులకు ఇస్తామన్న 20 వేల రూపాయల పంట పెట్టుబడి సహాయాన్ని రైతులకు అందించి, రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు వ్యవసాయ శాఖ ద్వారా అందించి రైతులను ఆదుకోవాలని కోరారు.

## అకాడమీల పేరుతో సరికొత్త విద్య మాఫియా...

### - తప్పుడు ర్యాంక్ లను ప్రచురిస్తూ కొత్తపుంతల్లో వ్యాపారం...

### - ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యూఐ..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : విద్యార్థులను మోసం చేస్తున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని కార్యాలయం ముందు ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అనంతపురం లో విద్యాసంస్థలు అకాడమీ ల పేరుతో కరపత్రాలను తప్పుడు ర్యాంక్ లను ప్రచురిస్తూ వ్యాపారాన్ని కొత్త పుంతలు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏ ఐ ఎస్ ఎఫ్, ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఆర్ ఐ ఓ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఏఐఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు రమణయ్య, ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్ యనమల అకాడమీల పేరుతో జరుగుతున్న ధన దోపిడీని తీవ్రంగా ఆక్షేపించారు. ఇప్పటికైనా ఈ దోపిడీ సంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ప్రత్యక్ష ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.



## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు అభినందనీయం...

### - సీఎం నిర్ణయాన్ని స్వాగతించిన బార్ అసోసియేషన్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్డీఏ కూటమి సభ్యులు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయడం అభినందనీయమని అనంతపురం జిల్లా అడ్వకేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది గురు ప్రసాద్ ఆధ్వర్యంలో న్యాయవాదులు సీఎం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో కొందరు వ్యక్తిగత స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ల్యాండ్ టైటిలింగ్ ఫ్యాక్టరీ బలవంతంగా తీసుకొచ్చి అమలు చేసే క్రమంలో రైతులు సామాన్య ప్రజల ఆసుల పరిరక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు న్యాయ పోరాటం చేసినందుకు రాష్ట్ర ప్రజల తరపున న్యాయ వాదులు అందరికీ అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ జయరామిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## చిరంజీవి యువత.. రామ్ చరణ్ అభిమానులకు జిల్లా కలెక్టర్ ప్రశంసలు...



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా రాష్ట్ర చిరంజీవి యువత, రామ్ చరణ్ యువశక్తి మెగా రక్తదాన శిబిరాల నిర్వహణ పట్ల జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. శుక్రవారం నిర్వహించిన రక్తదాతల అభినందన సభలో ఆయన రాష్ట్ర చిరంజీవి యువత ఉపాధ్యక్షులు అంగడి వెంకట చలపతి, రామ్ చరణ్ ఫాన్స్ జిల్లా అధ్యక్షులు ఇమామ్ హుస్సేన్ లకు మెమెంటో అందజేసి ప్రశంసించారు. కార్యక్రమంలో శేషాద్రి రామ్ చరణ్ ఫ్యాన్స్ జిల్లా కార్యదర్శి అక్కిరాజు సాగర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి గణేష్, చరణ్ నగర కార్యదర్శి సాయి కాశీం జగన్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యం మాట అవాస్తవం..వెటర్నరీ అసిస్టెంట్

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అప్పయ్యగారిపల్లి గ్రామానికి చెందిన అనీఫ్ అనే రైతు గేదె దూడకు వెటర్నరీ అసిస్టెంట్ నరేష్ వైద్యం అందించడంలో నిర్లక్ష్యంమే నన్న ఆరోపణలు వాస్తవం లేదన్నారు. ప్రతిరోజు గేద దూడకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి డాక్టర్ల సలహా మేరకు సూది మందులు అందించడం జరిగిందన్నారు. అయితే అధిక జ్వరం ఇతరత్రా వ్యాధులు సోకడం చేత వ్యాధి నయం కాక పోవడం చేతనే గేదె దూడ మృతి చెందిం దని వెటర్నరీ అసిస్టెంట్ నరేష్ నేటి దినపత్రిక సూర్య కథనానికి స్పందించి వివరణ ఇచ్చుకు న్నారు. తాను నిర్లక్ష్యం గా వ్యవహరించాలని రైతు ఆరోపణలు వాస్తవం లేదన్నారు. రైతుకు కూడా గేదె దూడకు సంబంధిం చిన వ్యాధి గురించి వివరించారని, తాను మూగజీవాలకు వైద్యం అందించడంలో ఎక్కడ ఎటువంటి పొరపా ట్లకు తావు ఇవ్వకుం డా వైద్యం డాక్టర్ల సలహా మేరకు అంది స్తానన్నారు. అందు కోసం నిరంతరం గ్రామాల్లో ఉండి పశు వుల కాపరులకు జీవా లకు వచ్చే వ్యాధుల గురించి వివరించడం తోపాటు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తం చేస్తాన న్నారు.



# అనంత విద్య దోపిడిపై చర్యలు తీసుకోండి...

**– విజయవాడలో రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ పార్వతికి ఏఐఎస్ఎఫ్ వినతి**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : కరవుకు కానాచి అయిన ఉమ్మడి అనంతపురం జిల్లాలో జరుగుతున్న విద్యా దోపిడీని అరికట్టాలని.. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు వత్తాసు పలుకుతున్న పలువురు విద్యాశాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం విజయవాడ లో రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ పార్వతికి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో జరుగుతున్న విద్య దోపిడీని వివరిస్తూ చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. నిర్మాణంలో ఉన్న బిల్డింగులు విద్యాసంస్థలకు అనుమతులు ఇచ్చిన డిఇఓ శ్రీనివాసరావు, 10 సంవత్సరాలుగా అనంతపురం ఎంఈఓ గా విధులు నిర్వర్తిస్తున్న వెంకటస్వామి పై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఒక బ్రాంచ్ కు అనుమతి తీసుకొని మూడు నాలుగు బ్రాంచ్ లు నడుపుతున్న విద్యాసంస్థలపై, పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న విద్యాలయాలపై చర్యలు తీసుకోకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యాలయ బేరర్స్ నాసిర్ జి, మస్తాన్ వలరాజు బండి చలపతి షబ్బీర్ భాష తదితరులు పాల్గొన్నారు.





# అన్నా క్యాంటీన్లకు మోక్షం

# క్యాంటీన్ మరమ్మతులు ప్రారంభం

తాడిపత్రి మేజర్ న్యూస్ :కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అన్నా క్యాంటీన్లకు తిరిగి మోక్షం లభించింది. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న అనంతరం అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవానికి ఒక సంతకం చేశారు.వైసీపీ ప్రభుత్వంలో అన్న క్యాంటీన్ లు నిరుపయోగంగా మార్చారు.దీంతో ఎన్డీఏ ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను తిరిగి ప్రారంభించాలని పలుచోట్ల సిద్ధం చేస్తున్నారు.మళ్లీ పేదలకు నాణ్యమైన భోజనం అందించడానికి రాష్ట్రవ్యాప్తంగా కసరత్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా తాడిపత్రి పట్టణంలోని గాంధీనగర్ లో ఉన్న క్యాంటీన్ రూపురేఖలు మార్పు కోసం మున్సిపల్ సిబ్బంది శుక్రవారం మరమ్మత్తులు చేపట్టారు.